# వైఎస్ఆర్-అన్నమయ్య


తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

సోమవారం 11 డిసెంబర్ 2023


## 50 కుటుంబాలు టీడీపీలో చేరిక



కడప వైద్యవిభాగం, డిసెంబరు 10, ప్రభాతవార్త

కడప నగరంలోని 37వ డివిజన్‌లో కడప నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఆర్.మాధవిరెడ్డి ఆధ్వర్యంలో 50 ముస్లిం కుటుంబాలు ఆదివారం టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డి, కడప నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఆర్.మాధవిరెడ్డిలు తెదేపా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఉస్మాన్, జావేద్, మువరక్, జాకీర్, రహీం, రియాజ్, మహ్మద్ అలలీ, సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

## కోణార్క్ దేవాలయాన్ని సందర్శించిన మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి



రాయచోటి, డిసెంబర్ 10, ప్రభాత వార్త:

రాయచోటి నియోజకవర్గం తెలుగు దేవం పార్టీ ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే ఆర్ రమేష్‌కుమార్‌రెడ్డి ఆదివారం ఒరిస్సా రాష్ట్రంలోని కోణార్క్‌లో గల సూర్య దేవాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన సూర్యభగవానుడికి ప్రత్యేక పూజలు చేశారు. ఆయనతో పాటు విజయవాడ ఎంపీ కాసినేని నాని, శాసనమండలి డిప్యూటీ స్పీకర్ ఎస్‌వి సతీష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# జగన్‌పాలనలతో ఇంటింటికీ సంక్షేమ లబ్ధి

### సుపరిపాలనను అందిస్తున్న జగన్‌ను మళ్లీ సీఎంను చేయాలి : ఎంఎల్ఏ శ్రీకాంత్‌రెడ్డి



గాలివీడు డిసెంబర్ 10, ప్రభాతవార్త

జగన్ పాలనలో ఇంటింటికీ సంక్షేమ లబ్ది అందిందని వైఎస్ఆర్ సిపి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, రాయచోటి నియోజక వర్గ ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని పలు గ్రామాల్లో నిర్వహించిన వైఏపీ నీడ్స్,పలు అభివృద్ధి పథకాలు పూర్తయిన సందర్భంగా ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో ముఖ్య అతిధిగా ఆయన పాల్గొన్నారు. నాలుగున్నరేళ్లుగా సంక్షేమ, అభివృద్ధి పథకాల ద్వారా రాష్ట్రాన్ని సీఎం వైఎస్ జగన్ ప్రగతి పథం లో నిలపడాన్ని శ్రీకాంత్ రెడ్డి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో 99.5 శాతం హామీలను సీఎం వైఎస్ జగన్ అమలు చేసి మాట నిలబెట్టుకోగా 2014లో చంద్రబాబు వ్యవసాయ, డ్వాక్రా రుణాలను మాఫీ చేయకుండా నిలువునా మోసగించిన తీరును వివరించారు.ప్రజలు ఎక్కడ నిలదీస్తారోనన్న భయంతో నాడు అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోనే చంద్రబాబు మేనిఫెస్టోను మాయం చేయడాన్ని గుర్తు చేశారు. చంద్రబాబు,పవన్‌లు ఉమ్మడి మేనిఫెస్టోతో వస్తున్నారని, వారికి తగినరీతిలో బుద్ధి చెప్పాలన్నారు. సుపరిపాలన కొనసాగాలంటే సీఎం జగన్‌ను ఆశీర్వదించి మరోసారి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం గాలివీడు మండలంలోని వివిధ గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. అందులో భాగంగా తూముకుంటలో ఏపిఎస్‌పిసిఎల్ వారి ఎల్‌ఏడి నిధులుతో రూ 50 లక్షల వ్యయంతో 9 ఆర్ ఓ ప్లాంట్ల ప్రారంభించారు. తూముకుంట, వెలిగల్లు గ్రామాల ప్రజలకు ఏపి ఎస్‌పిసిఎల్ నిధులతో 1200 సోలార్ ల్యాంప్‌లు పంపిణీ చేశారు.రూ. 75 లక్షల సోలార్ నిధులుతో తూముకుంట గ్రామంలో సిమెంట్ రోడ్లు, బ్రిడ్జి నిర్మాణానికి భూమి పూజ తూముకుంట ప్రకాష్ నగర్‌లో రూ. 1.60 కోట్ల నిధులతో పూర్తయిన బిటి రెన్యువల్‌వలీ రోడ్‌ను ప్రారంభించారు. వెలిగల్లులో రెండు మినరల్ ప్లాంట్‌లను ప్రారంభించారు. రూ. 2.42 కోట్ల సోలార్ నిధులతో వెలిగల్లు నుండి బలిజపల్లి వరకు పూర్తయిన రోడ్డు ప్రారంభించారు. రూ. 60 లక్షలతో చేపట్టిన వెలిగల్లు ప్రాజెక్టు మిగులు భూముల వద్దకు నిర్మితమవుతున్న రహదారి నిర్మాణ పనులు పరిశీలించారు. రూ .3.50 కోట్ల నిధులతో నిర్మించిన ఇందుకూరుపల్లె నుంచి నాయుని వారిపల్లె వయా తూముకుంట, తూముకుంట నుంచి దిగువమూల, ప్రకాష్ నగర్ కాలనీ, పాపిరెడ్డిగారిపల్లె వరకు నిర్మించిన రహదారి ప్రారంభించారు. గాలివీడు గ్రామంలో రూ.8 లక్షలతో గాలివీడు ఆర్ కె రోడ్డునుండి మండల కేంద్రమైన గాలివీడులోని జెడ్ పి హెచ్ ఎస్ చివరి వరకు నిర్మించిన సిమెంట్ కాంక్రీట్ రోడ్డును,రూ. 10 లక్షల నిధులతో నిర్మించిన గాలివీడు- గుర్రం కొండ రోడ్ టు బుట్టిగారిపల్లెకు నిర్మించిన సిసి రోడ్డు ప్రారంభించారు. ప్యారంపల్లె- గోపన పల్లె గ్రామ సచివాలయం, రైతు భరోసా, విలేజ్ హెల్త్ క్లినిక్‌ల నూతన భవనాలు,10 లక్షలతో నిర్మించిన బ్రిడ్జి ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే వెంట మండల వైకాపా కన్వీనర్ వైస్ ఎంపిపి మిట్టపల్లె యదుభూషణ్ రెడ్డి,మండల జేసీ ఎస్ కన్వీనర్ ఖాదర్ మొహిద్దీన్ (ఎస్ కే) మార్కెట్ కమిటీ ఛైర్మన్ విశ్వనాథ రెడ్డి, సి ఐ గంగనాథ్,ఎస్ ఐ వెంకట శివ కుమార్, ఎంపీడీఓ శేకర్ నాయక్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ ఆవుల నాగభూషణ్ రెడ్డి,వైస్ ఎంపీపీ 2 గాలి శ్రీనివాసులు,మాజీ వైస్ ఎంపిపి రమేష్ రెడ్డి, పలు శాఖల అధికారులు, సిబ్బంది, పలు గ్రామాల పార్టీ సర్పంచులు, ఉప సర్పచులు,ఎంపిటిసి సభ్యులు, పార్టీ పలు విభాగాల నాయుకులు, వైసీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సామాజిక సాధికార యాత్ర విజయవంతానికి కృషి చేయాలి

### ఎమ్మెల్యే మేడా, జడ్‌పి ఛైర్మన్ అమర్‌నాథ్‌రెడ్డి

రాజంపేట అర్బన్, డిసెంబరు 10 ప్రభాతవార్త

రాజంపేట పట్టణంలో మంగళవారం వైసిపి సామాజిక సాధికార బస్సు యాత్ర విజయవంతానికి ప్రతిఒక్కరు అంకితభావంతో కృషి చేయాలని ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలోను, అంతకుముందు వీరబల్లె, సుండుపల్లెలో బస్సుయాత్ర విజయవంతం కోసం జనసమీకరణపై పార్టీ నాయకులతో చర్చించారు. అమర్ నాథ్‌రెడ్డి తో కలిసి సమీక్షించారు. 300 బస్సుల్లో జనసమీకరణ చేయాలని భావించినట్లు సమాచారం. యల్లమ్మ ఆలయం నుంచి బస్సుయాత్ర పాతబస్టాండు వరకు జరుగుతోంది. తోట కళ్యాణమండపంలో సమావేశం కూడా జరగనుంది. పాత బస్టాండులో జరిగే సభకు జనసమీకరణ అందరి బాధ్యత అని మల్లికార్జునరెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డిలు పేర్కొన్నారు. జనసమీకరణ విషయంలో, పంచాయతి, మున్సిపాలిటి స్థాయిలో అందరూ కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న సామాజిక సాధికార బస్సుయాత్ర విజయవంతం చేయడంలో ఉదాసీనత వద్దని, పక్కా కార్యాచరణతో పనిచేయాలని కోరారు. సమావేశంలో రాజంపేట మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి,



చొప్పా యల్లారెడ్డి, యోగీశ్వర్‌రెడ్డి, మందరం వేణుగోపాల్‌రెడ్డి, వడ్డే రమణ, కృష్ణారావు, రాముయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సహజవనరుల సంపద సొమ్ము చేసుకుంటున్న

# వైసీపీ నేతల్ని తరిమి కొట్టాలి

### తెదేపా జాతీయనేత నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి



పీలేరు, డిసెంబరు 10 ప్రభాతవార్త:

రాష్ట్రంలో ఇసుక, మట్టి, భూఆక్రమణలు సహజ వనరుల సంపద వేల కోట్లు సొమ్ము చేసుకుంటూ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తున్న వైసీపీ నేతల్ని తరిమికొట్టాలని తెదేపా జాతీయ నేత నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి ఆదివారం అన్నారు. పట్టణంలోని కడప రోడ్డులోని తులసీరైస్‌మిల్ , చెన్నారెడ్డి కాలనీ, ఎస్వీడీలక్సు వీది, మల్లెల వీధి, తదితర ప్రాంతాల్లోల బూబుషూరిటీ, భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో తెదేపా శ్రేణులు, కార్యకర్తలు, మహిళలు అభిమానులతో కలిసి చంద్రబాబునాయుడు మహానాడు వేదికగా ఆంధ్రరాష్ట్ర ప్రజలకు భరోసా కల్పిస్తూ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలో ఉన్న సంక్షేమాల్ని ఇంటింటా వివరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లో వెనుకబడి పోతూ వెలవెలలాడుతుందని ఆదాయం సష్టించడం చేతగాని సీఎం ఉన్నదంతా ఊడ్చుతూ ఖజానా ఖాళీ చేస్తూ చేతులు పైకెత్తేసే పరిస్థితి ఏర్పడిందని ఇలాంటి సీఎం ఉండటం ప్రజల దురదష్టమన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలకు తావివ్వకుండా తెదేపాని గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో మార్పు కోరుకుంటూ తెదేపా,జనసేన పార్టీ నాయకులు పొత్తుకుదిరే క్రమంలో పీలేరు నియోజకవర్గ పరిధిలోని జనసేన ఇన్‌చార్జి బెజవాడ దినేష్ పిలుపు మేరకు నాయకులు, కార్యకర్తలు అభిమానులు అందరూ కిశోర్‌కుమార్‌రెడ్డి చేపట్టిన బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమానికి చేయూతనిస్తూ మేమున్నాం అంటూ అండదండలు అందిస్తూ కిశోర్‌కుమార్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యక్రమంలో పాల్గొంటూ అభయహస్తం అందిస్తూ ఆకర్షణగా నిలుస్తున్న వారిసేవలు అభినందనీయమని కిశోర్‌కుమార్‌రెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు అనుబంధ సంఘాలు, నల్లారి అభిమానులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీభవన్నారాయణ, భద్రావతిదేవి కళ్యాణ మహోత్సవం

ప్రొద్దుటూరుఅర్బన్, డిశంబరు10, ప్రభాతవార్త

పట్టణంలోని రామేశ్వరం, శ్రీరాంనగర్‌లోని శ్రీభవ న్నారయణ స్వామి ఆలయాలలో ఆదివారం వార్షిక బ్రహోత్స వాలలో బాగంగా శ్రీభద్రావతి, శ్రీభవన్నారయణ స్వామి సతీ సమేతంగా కళ్యాణోత్సవం వైభవంగా కార్య నిర్వాహకులు నిర్వ హించారు. మూడు రోజులుగా పలు పూజా కార్యమ్రాలు, హోమాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు, స్వామివారి కళ్యాణోత్సవంలో ఎదురు కోళ్ళు కార్యక్రమం ఎంతగానో అలరించినది. స్వామివారి గ్రామోత్సవం భక్తులకు కనువిందు చేసి నది. ఈ ఉత్సవాలకు ముఖ్యఅథిధిలుగా ఎమ్మెల్యే రాచ మల్లు శివ ప్రసాదరెడ్డి, మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యక్షులు మేరువ పెంచలయ్య, మూర్తి, సదానంద,ప్రసాద్ పాల్గొన్నారు.



# చేతులు మారిన అసైన్డ్ భూములు



రాయచోటి, డిసెంబర్ 10, ప్రభాత వార్త:

రాష్ట్రప్రభుత్వం భూముల బదిలీ నిషేద చట్టానికి సవరణ చేసిన ప్రభుత్వం 2003 ముందు అసైన్ చేసిన వ్యవసాయ భూములపై వారికి హక్కులు కల్పించాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఇందుకు సంబంధించి క్షేత్రస్థాయిలో రెవెన్యూ యంత్రాంగం ఆగమేఘాల మీద పరిశీలన ప్రారంభించింది. అన్ని రికార్డులు ఆధారంగా పరిశీలిన చేస్తుండగా అప్పట్లో ఒరిజనల్ అసైన్దారులు చాలా మంది విక్రయించడంతో చేతులు మారి భూములు ఇతరుల అధానంలో ఉన్నాయి. వీటిని కొనుగోలు చేసిన వారు ప్రస్తుతం భూమిపై అనుభవంలో ఉన్నట్లు పలు చోట్ల గుర్తించారు. నిబంధనల ప్రకారం ఒరిజనల్ అసైన్డ్ బారులు అనుభవం లో ఉన్నట్లైతే వారికి హక్కులు కల్పించే విధంగా ప్రభుత్వం వెసులుబాటు ఉంది. అసైన్ చేసి 20ఏళ్లు పూర్తయితే వారు క్రయవిక్రయాలు చేసే ఉపశమనం కలుగుతుంది. ఇప్పటివరకు విక్రయించకుండా ఒరిజనల్ అసైన్డ్ దారులు దగ్గర భూమి ఉన్నట్లైతే అలాంటి వారికి పూర్తి హక్కులు లభిస్తాయి. ఇలాంటి భూములను ఇప్పటి వరకు నిషేదిత జాబితా 22ఏ 1లో పెట్టారు. 1954 కంటే ముందు అసైన్ చేసిన వారికి మాత్రమే ఇప్పటి వరకు క్రయ విక్రయాలు చేసుకునేందుకు అవకాశం ఉంది. ప్రస్తుత మార్గదర్శకాలు ప్రకారం అసైన్డ్ భూములు పొంది 20 ఏళ్ల పూర్తయిన భూములను నిషేదిత జాబితా నుంచి తొలగిస్తారు. ఇందుకు సంబంధించి క్షేత్రస్థాయిలో రెవెర్యూ యంత్రాంగం పరిశీలన చేస్తుంది. ఒరిజనల్ అసైన్డ్ దారులు చాలా మంది భూములు అమ్ముకోవడంతో ఇవన్నీ ఇతరుల చేతుల్లో ఉన్నాయి. వీరికి ప్రస్తతం హక్కులు లభించవు. ఈ క్రమంలో కొందరు కొనుగోలు దారులు ఒరిజనల్ అసైన్డ్ దారులతో ఒప్పందాలు చేసుకొని విరి ఆధీనంలోనే భూమి ఉన్నట్లు చూపడానికి ప్రయత్నాలు ముమ్మరం చేశారు. రికార్డుల పరంగా అసైన్డ్‌దారులు భూమి మీద ఉన్నట్లైతే వారికి హక్కుల వచ్చిన తరువాత కొనుగోలు దారులు రిజిస్ట్రేషన్ చేసుకునేలా ఒప్పందాలు చేసుకుంటున్నారు.

### భూ హక్కు ఎవరికి కల్పించాలి...
### సందిగ్ధంలో రెవెన్యూ యంత్రాంగం

రాయచోటి నియోజకవర్గంలో చాలా వరకు అసైన్డ్ భూములు చేతులు మారినట్లు రెవెన్యూ పరిశీలనలో తేలింది. ఈ క్రమంలో క్షేత్రస్థాయి సిబ్బందిపై రాజకీయ ఒత్తిల్లు ఎక్కువ ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. దీంతో పాటు చెరువులు కాలువలు నీటి కుంటలు కూడా అసైన్డ్ చేసినట్లు గుర్తించారు. జలవనరులను ఏడబ్ల్యూగా మార్చకుండా అసైన్ చేసినట్లు అయితే అది సుప్రింకోర్టు మార్గదర్శకాలను విరుద్దం. దీనిని దృష్టిలో ఉంచుకొని వాటిని ప్రత్యేకంగా నమోదు చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలనలో పలుఅంశాలు వెలుగులోకి వస్తున్నాయి. కొన్ని మండలాల్లో డికేటీ పట్టా రిజిస్టర్లు అందుబాటులో లేకపోవడంతో ప్రత్యామ్నా యంగా ఆర్ ఎస్ఆర్ నిషేదిత జాబితా లబ్దిదారుల వద్ద ఉన్న డిపట్టా ఎఫ్‌యంబి వంటి వాటిని పరగణలోని తీసుకొని తనిఖీ చేస్తున్నారు. వీలైనంత తొందరగా జాబితా తయారు చేయాలని ఉన్నతాదికాల నుండి ఆదేశాలు రావడంతో మండల స్థాయిలో యంత్రాంగం దీనిపై పూర్తి స్థాయిలో దృష్టి సారించింది. వేల ఎకరాల అసైన్డ్ భూములు ఉండడంతో జాబితాలు తయారీలో రెవెన్యూ యంత్రాంగం తలమునక లైంది. జాబితాలు తయారైన తర్వాత తాహశీల్దారు ఆమోదించాన వాటిని గ్రామ సచివాలయంలో ప్రదర్శించి అభ్యంతరాలు స్వీకరిస్తారు.అనంతరం ఆర్డీఓ సం యుక్త పాలనాధికారి జిల్లా పాలన అధికారికి వెళ్తాయి. ఆర్డీఓ జెసీ రాండాంగా కొన్ని రికార్డులు పరిశీలించి క్షేత్రస్థాయిలో తనిఖీ చేస్తారు. ఈ ప్రక్రియ పూర్తియిన తర్వాత జిల్లా కలెక్టర్ నిషేదిత జాబితా నుండి తొలగించిన భూముల వివరాలను జిల్లా రిజిస్ట్రారుకు పంపుతారు. సంబందిత భూముల క్రయవిక్రయాలకు సంబం ధించి అసైన్డ్‌దారులకు పూర్తి హక్కులు వస్తాయి. తర్వార క్రయవిక్రయాలకు ఇబ్బందులు ఉండవు. అయితే భూముల విలువ పెరగడంతో ఇందులో అక్రమాలు చోటు చేసుకునే అవకాశం ఉంది. డీకేటీ రిజిష్టర్లు అందుబాటులో లేనిచోట నకిలీ పట్టాలు పెట్టుకొచ్చే అవకాశం ఉంది. ఎక్కువగా భూములు రాజకీయ నేతలు వారి అనుచరుల చేతుల్లో ఉండడంతో పరిశీలన చేయడానికి అధికారులకు అవాంతరాలు ఏర్పడుతున్నాయి.

### రెవెర్యూ అధికారులకు కానుకల వర్షం


నియోజకవర్గంలో అసైన్డ్ భూముల పరిశీలన పూర్తి హక్కులు కల్పించడానికి రెవెన్యూ అధికారులకు కాసుల వర్షం కురుస్తుంది. అసైన్డ్ భూముల పట్టాలు పొందిన యజమానులు కొందరు అసైన్డ్ భూములు అమ్ముకున్నారు. ప్రస్తత నిబంధనల ప్రకారం కొనుగోలు చేసిన యజమానులు తాహశీల్దారు కార్యాలయాల్లో ముడుపులు చెల్లించి హక్కులు పొందేందుకు తంటాలు పడుతున్నారు. ఇదే అదనుగా చూసి రెవెన్యూ అధికారులు ఇష్టానుసారం వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

### లాటరీ వద్దు..బినామీలు రద్దు...

# ఒక వర్గం ఊరు వదలమని..మరో వర్గం ఊరు వద్దని

### ఆధిపత్యం పోరుతో నాయకుల మధ్యపోటీ
### నేడే లాటరీ నోటీసుపై కలెక్టర్ తీర్పు





రాజంపేట, డిసెంబర్ 10, ప్రభాతవార్త

మంగంపేట ఆర్.ఆర్.ఆర్ పునరావాస వ్యవహారం కొలిక్కి రాక కలెక్టర్‌కే తలనొప్పిగా మారినట్లుంది.దీంతో ఈ నెల 11న లాటరీ పద్ధతి ద్వారా ప్లాట్లు కేటాయించేందుకు నోటీసులు జారీ చేశారు.దీంతో మంగంపేట కాపుపల్లె నాయకుల గుండెలో గుబులు మొదలైంది. లాటరీ పద్ధతి వద్దు-బినామీలరద్దు చేపట్టాలని ఒక వర్గం లాటరీ పద్ధతి కావాలని గ్రామంలో అందరూ సమానంగా వుండాలని మరో వర్గం అంటున్నట్లు తెలుస్తోంది. గ్రామంలో నివశించే అసలైన వారు కొందరే వుంటే,మూడు రెట్లు బినామీలే వున్నారన్న ఆరోపణలుమోడుగా వున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే బాగా ఆలస్యమైంది.ఇంకా కొన్ని రోజులు ఆలస్యం అయినా పర్వాలేదు రెవెన్యు అధికారులు చేసిన తప్పిదాలైన బినామీలను పంపీసిరద్దు చేయాలని దీంతో అసలైన బాదితులకు న్యాయం జరుగుతందని గ్రామంలోని రెండు వర్గాల నాయకులు అంటున్నట్లుతెలుస్తోంది.కాపుపల్లె,రెండు దళితవాడలను ఏ సంవత్సరంలో డేంజర్ జోన్ కింద పరిగణించారో ఆ తర్వాత వచ్చిన రేషన్ కార్డులు, ఆదార్ కార్డులను పరగణనలోకి తీసుకోకుండా,ఇలాంటి వారి ఇండ్లను బినామీలుగా పరగణించిని న్యాయబద్ధంగా చేస్తే ప్రభుత్వానికి కోట్లాది రూపాయలు గండి పడకుండా ఆదా అవుతుందన్నారు. దీనికి తెరదించితే స్థానిక నాయకుల మధ్యవున్న ఆదిత్సపోరు కూడా అంతమవుతోందనే చెప్పచ్చు.ఇదంతా చూస్తే నాయకులే బినామీల పేర్లపెట్టుకొని వారి శక్తిమీరా పదుల సంఖ్యలో ప్లాట్లు ప్యాకేజీలు దండుకొనేందుకు యత్నించినట్లు తెలుస్తోంది.మంగంపేట కాపుపల్లెలో 100 ఇళ్ళువుంటే పరిహారం కోసం 400 ఇళ్ళుకుపైగా తెలిసి పరిహారం పొందేందుకు తషవేసి కూర్చున్నట్లు తెలుస్తోంది.400 ఇళ్ళకుపైగా వుండే వాటిలో కొన్ని మృతి చెందిన కుటుంబాలుపోగా, 26 కుటుంబాలు ఓ.టి.ఎస్. కింద పోయాయి. మిగిలిన 341 కుటుంబాల కోసం స్థలాలను కేటాయించి పునరావాస గ్రామంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేపడుతున్నారు.అయితే అన్ని పనులు సజావుగా జరిగిన స్థలాల విషయంలో నేన చెప్పినట్లే ప్లాట్లు ఇవ్వాలి నేను కోరిన చోట నాకు, నావాల్లకు ఇవ్వాలని ఒక వర్గం అంటే మరో వర్గం మేముకూడా అదే తదంటే న్యాయబద్ధంగా లాటరీ వేసి ప్లాట్లు పంచాల అని ఎదురుతిరిగినట్లు తెలిసింది. గత కొన్నినెలలుగా అందరూ ఏకమై ఒక పద్ధతికివస్తే ప్లాట్లు ఇచ్చి పరిహారం అందజేస్తామని కలెక్టర్ పి.ఎస్.గిరీష్ ఎంతో వినయంగా చెప్పినట్లు కూడా తెలిసింది.అయితే నాయకుల మధ్య వివాదం ముదిరి ఆదిపత్సం పోరుకు పాల్పడడంతో లాటరీకి తెరతెరిచారు. ఇదే జరిగితే తాము ఆక్రమించాలనుకొన్న ప్లాట్లకు గాడి పడిందనే యోచనతో ఒక వర్గం తాము గ్రామం వదిలి వెళ్ళమని మొండికేస్తున్నట్లు తెలుస్తోంది.అయితే ఈనెల 11న కలెక్టర్ ఎలాంటి నిర్ణయం తీసుకొంటారోనని మంగంపేట డేంజర్ జోన్ బాదితులు ఎదురుచూస్తున్నారు.

# ఇంటలిజెన్స్ సీఐపై దాడి

కడప క్రైం, డిసెంబరు 10, ప్రభాతవార్త

ప్రజల మాన ప్రాణ ధనం కాపాడే పోలీసులకే రక్షణ కరువైంది. పైపెచ్చు అతనిపై 15 మంది యువకులు దాడి చేసి గాయపరిచినా సంబంధిత పోలీసులు బాధితుని ఫిర్యాదు తీసుకోవడానికి కూడా వెనకాడిన సంఘటన కడప నగరంలోని కోఆపరేటీవ్ కాలనీలో శనివారం రాత్రి చోటు చేసుకుంది. ఈ దాడికి సంబంధించి వివరాలిలా ఉన్నాయి. స్థానిక కోఆపరేటీవ్ కాలనీలో ఇంటలిజెన్స్ సీఐగా పనిచేస్తున్న అనిల్‌కుమార్ నివాసం ఉంటున్నాడు. ఈయన అన్నమయ్య జిల్లాలో సీఐగా పనిచేస్తూ ఇంటికి వస్తూ, పోతూ విధులు నిర్వహించేవాడు. కోఆపరేటీవ్ కాలనీలో మయూర గార్డెనియాలో పనిచేసే బీహార్, ఉత్తరప్రదేశ్‌కు చెందిన 15 మంది యువకులు సీఐ ఇంటి నివాసం వద్దే నివాసం ఉంటున్నారు. ఈ క్రమంలో అర్ధరాత్రి సమయంలో యువకులు హోటల్లో పని ముగించుకొని మద్యం సేవించి తాము నివాసం ఉంటున్న ఇంటికి అర్ధరాత్రి వచ్చి న్యూసెన్స్ చేస్తూ స్థానికులకు ఇబ్బంది కలిగిస్తుంటారు. ఈ నేపథ్యంలో గతంలో సీఐ అనిల్ కుమార్ వారిని ఇది మంచి పద్ధతి కాదని హెచ్చరించినట్లు తెలుస్తోంది. అప్పట్లో సీఐ, వారి మధ్య గొడవ జరిగినట్లు సమాచారం. ఇదిలా ఉండగా శనివారం రాత్రి సీఐ తన ఇంటి వద్ద ఉండగా హోటల్‌లో పని ముగించుకొని వచ్చిన బీహార్ యువకులు మద్యం సేవించి అల్లరి చేస్తుండడంతో సీఐ వారిని వారించే ప్రయత్నం చేశారు. అంతే తరువాయి ఒక్కసారిగా వారందరూ అతనిపై దాడి చేసి గాయ పరి చారు. ఈ విషయమై స్థానిక వన్‌టౌన్‌లో అనిల్‌కుమార్ భార్య ఫిర్యాదు చేయ డానికి వెళ్లారు. అయితే పోలీసులు ఆమె ఫిర్యాదు స్వీకరించకుండా గంటల పాటు ఆమె ఫిర్యాదు తీసుకోలేదు. జిల్లా ఎస్పీ కార్యాలయం వద్ద ఆదివారం ఎస్పీకి ఫిర్యాదు చేయడానికి ప్రయత్నించినా సంబంధిత అధికారి అనుమతి లభించలేదు. పోలీసులకే భద్రత కరువైతే ఎలా అని మీడియా వద్ద తమ బాధను వ్యక్తం చేశారు. దీనికి కారణం సంబంధిత హోటల్ అధికార పార్టీకి చెందిన నాయకుడిది కావడంతో సీఐపై దాడి జరిగినా కూడా పోలీసులు ఇరువర్గాలపై కేసు నమోదు చేస్తామని సీఐ కుటుంబాన్ని బెదిరించి బయపెట్టి కేసును నీరుగార్చే ప్రయత్నం చేసినట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా జరిగిన పరిణామంపై స్థానిక పోలీసు శాఖ లోని కొంత మంది సిబ్బంది పెరదవి విరుస్తున్నారు. అధికార పార్టీ నాయకులకు చెందిన వారు దాడి చేస్తే సర్దిచెప్పడం ఏంటని బాధితుని పక్షం నిలబడి వాపో యారు. జిల్లా పోలీసు అధికారులు, సంబంధిత పోలీసులు ఇప్పటికైనా చొరవ తీసుకొని తమకు న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు.

# సమైక్యతే కార్తీక మాస రెడ్డి సంఘం వనభోజన లక్ష్యం

## ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి



గోపవరం,డిసెంబర్ 10 ప్రభాతవార్త;

సమైక్యతే కార్తీకమాస రెడ్డి సంఘం వనభోజన ప్రధాన లక్ష్యం అని ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి అన్నారు. తొలుత పరమేశ్వరునికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఆదివారం అంగరంగా వైభవంగా రెడ్డి వన భోజన కార్యక్రమాన్ని ఎన్ఎమ్ఎస్ కల్యాణ మండపంలో నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లా డుతూ రెడ్డి సంఘం అభివృద్ధికి సాటి రెడ్డి కులస్తులందరూ సహకరించాలన్నారు. కార్యక్రమంలో పలు అంశాలను వివరించారు.రెడ్డి సంఘం అధ్యక్షులు గంగసాని సాంబశివారెడ్డి మాట్లాడుతూ ఈ సంఘం ద్వారా ఎంతో మంది ఎన్నో ఇబ్బందు లెదుర్కొంటున్న వారికి చేయూతను అందించామన్నారు. ఈ సంఘం బావి తరాల వారికి ఆదర్శం అన్నారు. పలు రకాలైన అనుభంద సంఘాలను ఏర్పాటు చేసి రెడ్డి సంఘాన్ని అభివృద్ధి పరుస్తామన్నారు. ప్రతి రెడ్డి వెనుకారెడ్డి సంఘం ఉందన్నారు.ప్రభుత్వ సలహాదారు నాగారు జనరెడ్డి మాట్లాడుతూ సమాజాభివృద్ధే రెడ్ల ప్రధాన లక్ష్యం అన్నారు. రెడ్లచరిత్ర చెప్పు కొనేందుకు ఎంతో గర్వంగా ఉందన్నారు. జిల్లా సమగ్ర శిక్షణా పిడి అంబవరం ప్రభాకర్‌రెడ్డి పలు అంశాలను వివరించారు.కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే విజయమ్మ,మున్సిపాలిటీ కమీషనర్ వెంకటకృష్ణారెడ్డి, డిఇఇ వెంకట సుబ్బారెడ్డి, జడ్పీటిసి పోలిరెడ్డి, గౌరవ అధ్య క్షులు కెవి సుబ్బారెడ్డి.ప్రొఫెసర్ శ్రీదేవి, ప్రధాన కార్యదర్శి నారాయణరెడ్డి, కన్వీనర్ కృష్ణారెడ్డి, ఏఓ శివరామిరెడ్డి, మీడియా అధ్యక్షులు రఘురామిరెడ్డి,స్థానిక రెడ్డికులానికి చెందిన వారందరూ కార్యక్రమానికి పాల్గొని విజయవంతం చేసినందుకు అధ్యక్షులు సాంబశివారెడ్డి ఆనంధోత్సాహాన్ని వ్యక్తం చేసారు. రుచికరమైన అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# కడపలో వైసీపీ ప్రభుత్వానికి పెరిగిన వ్యతిరేకత

కడప వైద్యవిభాగం, డిసెంబరు 10, ప్రభాతవార్త

హౌసింగ్ బోర్డు కాలనీలో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి, కడప టీడీపీ ఇన్‌ఛార్జి మాధవిరెడ్డి సమక్షంలో టీపీలో పలువురు చేరారు. ఈ సందర్భంగా వారు ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల్లో వైసీపీ ప్రభుత్వానికి వ్యతిరేకత పెరుగుతోందని వచ్చే ఎన్నికల్లో తెదేపా గెలుపు ఖాయమన్నారు. నగరం అభివృద్ధి చెందాలంటే టీడీపీ ప్రభుత్వంలోకి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా వన భోజన కార్యక్రమం

కడప వైద్యవిభాగం, డిసెంబరు 10, ప్రభాతవార్త

పవిత్రమైన కార్తీక మాసం సందర్భంగా చింతకొమ్మదిన్నె పీఎస్ ఎదురుగా మామిడి తోటలో బాలిశెట్టి హరిప్రసాద్ ఆధ్వర్యంలో కార్తీక వనభోజన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్తీక మాసంలో విశిష్ట సంప్ర దాయంగా ఉన్న శివలింగంకు ప్రత్యేక అభిషేకం చేయించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో రాజకీయాల పార్టీలకు అతీతంగా పెద్దఎత్తున బలిజ సోదరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరికి ఎవరు అనే పరిస్థితుల్లో బలిజ సోదరులు ఉన్నారని బలిజ సోదరులు అంతా వాళ్ల పరిచయం చేసుకునే విధంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన బలిజ సోదరులందరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు.

# పల్లె పల్లెకు నాలుగవ రోజు పాదయాత్ర

పోరుమామిళ్ళ రూరల్, డిసెంబర్ 10ప్రభాతవార్త:

బద్వేల్ నియోజకవర్గం పల్లె పల్లెకు పాదయాత్ర 4వ రోజు టీడీపీ నియోజకవర్గ సమన్వయ కర్త రితీష్‌కుమార్ రెడ్డి చేపట్టారు. ఉప్పలూరు క్యాంప్ స్థలం నుండి నరసాపురం, మిద్దెల, గంగనపల్లె, గొంటువారిపల్లె, బాలయపల్లె, వరికుంట్ల, నాయునిపల్లె వరకు పాదయాత్ర కొనసాగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలను క్షే త్రస్థాయిలో తెలుసుకుని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే పరిష్కారిస్తామన్నారు. బద్వేల్ నియోజకవర్గంలో 2024 సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జెండా ఎగురుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జా రోషన్న, టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు రాజారెడ్డి, మాజీ శ్రీశైలం బోర్డు మెంబర్ సీతా వెంకట సుబ్బయ్య, నరసాపురం సర్పంచ్ ఖాజావలి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# లేటపల్లె మాజీ ఎంపిటిసి వైసిపి నుండి టీడీపీలోకి చేరిక



కమలాపురం, డిసెంబర్ 10ప్రభాతవార్త:

మండల పరిధిలోని లేటపల్లె గ్రామంలోని మాజీ ఎంపిటిసి ఆర్. రమణమ్మ వైఎస్సార్ పార్టీ నుండి ఆదివారం టీడీపీ రాష్ట్ర ఉపాధ్య క్షుడు పుత్తా నరసింహారెడ్డి ఆధ్వర్యం లో తెలుగుదేశం పార్టీలోకి చేరారు. గ్రామంలోని వాలంటీర్ జయరాం రెడ్డి కూడా తెలుగుదేశం పార్టీలో చేరారు. దాదాపు 40 కుటుంబాలు టీడీపీ నాయకుడు జనార్ధన్‌రెడ్డి, చెన్నారెడ్డి ఆధ్వ ర్యంలో వైఎస్సార్ నుండి టీడీపీ పార్టీలోకి చేరడం జరిగింది. గ్రామంలో మొదట గా పుత్తాకు కార్యకర్తలు, అభిమానులు, గ్రామనాయకులు ఘనస్వాగతం పలి కారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, నాయకులు పాల్గొన్నారు.

# అరటిపైరును దున్నిన రిటైర్డ్ తహశీల్దారు



పోరుమామిళ్ల , డిసెంబర్10 ప్రభాతవార్త

కాశినాయన మండలం వరికుంట్ల గ్రామానికి చెందిన దుగ్గిరెడ్డి అదే గ్రామానికి చెందిన బోవిళ్ల సిద్దారెడ్డి గత 10 సంవత్సరాల నుంచి సాగు చేసుకుంటున్న అరటి పైరును దున్నేశారు. దీంతో సుమారు రూ.4లక్షలు నష్టం వాటిల్లిందని రైతు సిద్దారెడ్డి వాపోయారు. రెవెన్యూలో అతను పని చేసేటపుడు కాశినాయన మండలం తహశీల్దారుతో మాట్లాడుకుని బాలాయ పల్లె భూములలో సర్వే నంబరు 582, 594/2 లీటర్లలో కొంత భూమిని సిద్దారెడ్డి సాగు చేస్తున్నాడు. తనకు సాగులో ఉన్న భూమిని అతని ఎలా ఆన్‌లైన్ చేశారో తనకు తెలియడం లేదని, ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి న్యాయం చేయాలని కోరారు.

# మల్టిపుల్ డైరెక్టర్‌గా తల్లం సుధాకర్

మైదుకూరు,డిసెంబర్ 10,ప్రభాతవార్త:



వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ మల్టిపుల్ 2024 డైరెక్టర్‌గా మైదుకూర్ చెందిన తల్లం సుధాకర్ ఎంపిక అయ్యారు.ఆదివారం విజయవాడలో జరిగిన ఐకాన్ సమావేశంలో ఇంటర్నేషనల్ ప్రసిడెంట్(2024) మదురైకి చెందిన రవిచెంద్రన్ తన నూతన కమిటీలను ఎంపిక చేశారు. కార్యక్రమంలో తల్లం సుధాకర్‌ను మల్టిపుల్ డైరెక్టర్‌గా ప్రమాణ స్వీకారం చేయించారు. తల్లం సుధాకర్ ఉమ్మడి కడప, జిల్లాలకు గవర్నర్‌గా నిధులు నిర్వహించారు. అడిషనల్ ట్రెజరర్‌గా దొంత సుబ్రమణ్యంను నియమించగా, వి 206లో మైదుకూరు చెందిన రీజియన్ చైర్మెన్ పబ్బతి గోపాల్,కేసీజీఎఫ్ ఇన్చార్జ్‌గా సూరె సుబ్బరాజ పదవులు వరిం చాయి.ఈ కార్యక్రమలల్లో మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాస్,ఇంటర్నెషనల్ మాజీ ప్రసడెంట్ తిరువీధి వేణుగోపాల్,యాదా నాగేశ్వరరావు, గంపా నాగేశ్వరరావు, సిహెచ్ వెంకటేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

# శిల్పారామంలో అలరించిన చిన్నారుల నృత్య ప్రదర్శనలు



కడప కార్పొరేషన్, డిసెంబరు 10, ప్రభాతవార్త

కడప శిల్పారామంలో ఆహ్లాద కరమైన వాతావరణంలో చిన్నారులు తమ డాన్స్ ప్రతిభతో సందర్శకు లను, వీక్షకులను అలరించారు. విస్సా మూవీ పద్మాకర్ ఆధ్వర్యం లో ఆదివారం కడప శిల్పారామం లోని శిల్ప కళావేదికపై కడప విజయ శాంతి డాన్స్ మాస్టర్ ముద్ర అకాడమీ విద్యార్థులు సినీ, భక్తి, పల్లె, జానపద నృత్య ప్రదర్శనలు చేశారు. కార్యక్రమాన్ని శిల్పారామం పరిపాలనాధి కారి పి.శివప్రసాద్‌రెడ్డి పర్యవేక్షించారు.

# ఖాజీపేటలో నేడు అయ్యప్ప స్వామి గ్రామోత్సవం



ఖాజీపేట డిసెంబర్ 10, ప్రభాతవార్త

మండల పరిధిలోని ఖాజీపేట లో అయ్యప్ప స్వామి 7వ గ్రామో త్సవం కార్తీక మాసం నాలుగో సోమవారం ఘనంగా నిర్వహించ నున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలి పారు. ఉదయం ఏడు గంటల పది నిమిషాలకు గణపతి పూజ ఎనిమిది గంటల ముప్పై నిమిషాలకు అభిషేకము, పది గంటలకు గణపతి హోమం, స్వస్తివాచనం, కలశ స్థాపన ఉంటుందని తెలిపారు. అనంతరం 12 గంటలకు భక్తులకు అన్నదాన కార్యక్రమం కలదనీ తెలిపారు.సాయంత్రం మూడు గంటల నుండి అయ్యప్ప స్వామి గ్రామోత్సవం కార్యక్రమాం మొదలవుతుంది. తదుపరి చెక్కభజన కోలాటం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. దీపోత్సవంలో పాల్గొను భక్తాదులు(స్త్రీలు) ఒంటిగంటకు దేవస్థానమునకు చేరుకోవలెను. భక్తులు కార్యక్రమంలో పెద్దఎత్తున పాల్గొని ధన, వస్తు, రూపేనా, సహాయ సహకారములు అందించి స్వామి కృపకు పాత్రులు కావాల్సిందిగా ఆలయ నిర్వాహకులు తెలిపారు.

# రాయలసీమకు నీటివాటాలో అన్యాయం



ప్రొద్దుటూరు అర్బన్, డిశంబరు10, ప్రభాతవార్త

రాయలసీమకు నీటావాటాలో అనాది నుండి నేటివనకు అన్యా యం జరుగుతూ ఉన్నదని పలు వరు మేధావులు అన్నారు. పట్టణం లో శ్రీశక్తిభవన్‌లో రాయలసీమ విధ్యావంతుల వేధిక ఆద్వర్యంలో సాగునీటి సాధన సమితి బొజ్జాధశ ధరరామిరెడ్డి రచించిన నీటిఅవగాహనే రాయలసీమకురక్ష అనే పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం రాయలసీమ విద్యార్థి శక్తి కన్వీనర్ హరిత అధ్యక్షతన నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో పాణి శ్రీనివాసులు మాట్లాడుతూ రాయలసీమకు నీటివాటాలో అన్యాం జరుగటంతో ఎంతో నష్టపోయామని,అభివృద్ధికి దూరం కావటంతొపాటు కష్టాలపాలయ్యామని అన్నారు. పలువురు వక్తలు మాట్లాడుతూ మన నాయకులు మన రాయలసీమ కష్టాలను తీరుస్తామని బ్రమకల్పిస్తూ మోసం చేస్తూ వారి పదవిదవిదాహంను తీర్చుకోనుటకు మనకష్టాలను ఒక ఆయుదంగా వాడుకుంటున్నారని వారి అభిప్రాయంను వ్యక్తం చేశారు. అందరు ఒకతాటిపైకి వచ్చి నీటిసాధన కోసం పోరాడాలని తెలిపారు.మనకు రావలసిన నీటివాటాతో మనం అభివృద్ధి చెందాలని రాజకీయపార్టిలు,నాయకులు సమస్యను సమస్యగానే ఉంచి వారు దానికోసం పోరాడుతున్నట్లు నటించి వారి పబ్బం గడుపుకొంటు న్నారని దీనికి స్వస్తి పలికి రాయలసీమ ప్రజల కోసం పోరాడాలని తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి, సిపిఎం కార్యదర్శి రామ య్య, సెక్రటరి సత్యం, కాంగ్రెస్ ఇంచార్జ్‌నజీర్, జిలాని, డాక్టర్ వ్రరుణ్ కుమార్ రెడ్డి, దాదాహయాత్, వరలక్ష్మీ, జింకాసుబ్రమణ్యాం, మహమూద్,శ్రీనివాసరెడ్డి,రమణ,వడ్ల లక్ష్మీదేవి పాల్గొన్నారు.

# మానవహక్కులను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి

ప్రొద్దుటూరు అర్బన్ ,డిశంబరు10,ప్రభాతవార్త



పట్టణంలోని జయశ్రీ కళాశాలో ఆదివారం ప్రపంచ మాన వ హక్కుల దినోత్సవం వేడుకలు హ్యూమన్‌రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇంటర్‌నేషన్ లిబరేషన్ ఆద్వర్యంలో పౌండర్ జాతీయ చేర్మెన్ జి.పి నరశింహులు సూచనల మేరకు ఘనంగా నిర్వహించారు. సమాజంలో పలువరికి మానవ హక్కులపైన అవగాహన లేక తీవ్రంగా నష్టపోతున్నారని పలువురు వారి అభిప్రా యంను తెలిపారు. రాజ్యాంగంలోని ప్రాధమిక హక్కులు తెలిపి చైతన్య వంతులను చేయటమే మాసంస్థ ముఖ్యఉద్దేశం అన్నారు. మహిళలు వారి హక్కులను తెలుసుకొని సమాజంలో కీలక పాత్రపోషించాలని పలువురు అన్నారు. రాష్ట్ర వైస్ చేర్మేన్ పి.వీరయ్య,సెక్రటరి రాము,రాయలసీయరీజనల్ సెక్రటరి శ్రీనివాసులు, రామ సుబ్బయ్య వారి అభిప్రాయలును తెలిపినవారిలో ఉన్నారు. కార్యక్రమంలో రామచంద్రయ్య, వెంకట్‌యాదవ్, ఓబులయ్య, ఉదయ్ బాస్కర్, శారదా, లలితమ్మ, క్రిష్ణవేణి, సుధీకర్‌కుమార్, కళ్యాణ్, చంటీ, బాదుల్లా పాల్గొన్నారు.

# టిడిపిలో పలువురు చేరిక

ప్రొద్దుటూరు డిసెంబర్ 10 ప్రభాతవార్త



ప్రొద్దుటూరు నియోజకవర్గ ఎమ్మెల్యేగా తనకు ఒక అవకాశం ఇవ్వాలని ప్రొద్దుటూరును అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడిపిస్తా నని టీడీపీ ఇన్చార్జి జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి ప్రజలను అభ్యర్థించారు. ఆదివారం స్థానిక 41వ వార్డులో శూలం లక్ష్మీదేవి శూలం శివప్రసాద్ శూలం మురళి శూలం చంద్రశేఖర్‌కు ప్రవీణ్ రెడ్డి టీడీపీ కండువా కప్పి పార్టీ లోకి సాదరంగా స్వాగతించారు. ఈ సందర్భంగా జరిగాన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ ప్రొద్దుటూరు పురపాలిక సంఘంతో 41వ వార్డు శూలం ప్రసాద్ శూలం లక్ష్మీదేవి వారి అను చరులు చేరికతో తెలుగుదేశం పార్టీ బలోపేతం అవుతుందని అనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు గత మున్సిపల్ ఎన్నికలలో కౌన్సిలర్ స్వతంత్ర అభ్యర్థిగా శూలం లక్ష్మీదేవి స్వల్ప ఓట్లు తేడాతో ఓడిన అది గాలుపే అన్నారు. ప్రొద్దుటూరు నియోజకవర్గంలో టీడీపీ బలోపేతం చేయడంలో ఇది మొదటి మెట్టని ఆయన అభివర్ణించారు.41వ వార్డు టీడీపీ ఇన్చార్జిగా శూలం శివప్రసాద్‌ను నియమిస్తు న్నట్లు ప్రకటించారు. ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి వారి కుటుంబ సభ్యులు దోచుకోవడం తప్ప అభివృద్ధి చేసిందేమి లేదని విమర్శించారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ విజయం సాధిస్తుందని ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేస్తారని ఆయన జోషి అని చెప్పారు. చంద్రబాబు నాయకత్వంలో తాను ఎమ్మెల్యేగా ప్రొద్దుటూరు నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి నల్లభూతుల నాగరాజు టీడీపీ నాయకులు ఆవుల దస్తగిరయ్య పాణ్యం సుబ్బరాయుడు కోటా శ్రీదేవి తాటి శ్రీనివాస యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ప్రొద్దుటూరు పట్టణ నూతన కమిటీ ఎన్నిక

ప్రొద్దుటూరు డిసెంబర్ 10 ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పట్టణ బీజేపీ అధ్యక్షులు వంకధార నరేంద్ర రావు ఆధ్వర్యంలో నియోజకవర్గ కన్వీనర్ గొర్ర శ్రీనివాసులు జిల్లా ప్రధాన కార్యదర్శి కోనేటి ప్రదీప్‌రెడ్డి సమక్షంలో పట్టణ నూతన కమిటీ ఆదివారం ఎన్నుకున్నట్లు అధ్యక్షులుగా టి రామ్మోహన్ రెడ్డి,ఎం సుధాకర్ రాజు,శివ నాగిరెడ్డి,గంగాధర్ రెడ్డి,తిరుమల శెట్టి కోదండపాణి,ప్రధాన కార్యదర్శులుగా హెచ్ పరమేశ్వరరావు, వై చలపతిరావు, వద్ది వెంకటసుబ్బయ్య, కోశాధికారిగా కోట వెంకట సుబ్రహ్మణ్యం, కార్యదర్శులుగా ముత్యాలు శ్రీశ్రీ నరసింహ, వంశీకృష్ణ, సుంకు గురు ప్రసాద్,ఓబిసి మెర్చా పట్టణ అధ్యక్షులుగా చెన్న మోహన్‌కుమార్, బీజేవైఎం పట్టణ అధ్యక్షులుగా వరప్రసాద్ రెడ్డి, మహిళా మోర్చ పట్టణ అధ్యక్షులుగా ఎస్ మౌలా, కార్యవర్గ సభ్యులుగా చిన్న, మురళి ఎన్నికైనట్లు ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణ కమిటీలు ఎన్నికైన ప్రతి ఒక్కరికి ఆయన అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ రెడ్డి జిల్లా కార్యదర్శి సుబ్రహ్మణ్యం రాష్ట్ర మహిళా మోర్చా కార్యవర్గ సభ్యురాలు శివకళ్యాణి ప్రొద్దుటూరు బీజేపీ ఇన్చార్జి సుధాకర్‌రెడ్డి బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# సచివాలయ నూతన భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



ప్రొద్దుటూరు డిసెంబర్ 10 ప్రభాతవార్త

ప్రొద్దుటూరు మండలం చౌడూరు గ్రామంలో నూతనంగా నిర్మిం చిన సచివాలయ భవనాన్ని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి ఆది వారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రొద్దుటూరు నియోజకవర్గంలో ఇప్పటికే చాలా సచివాలయం భవనాలను నూతనంగా నిర్మించామని తెలిపారు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంకల్పంతో గ్రామ స్వరాజ్యం దిశగా ప్రతి గ్రామంలో సచివాలయ నూతన భవనాన్ని నిర్మించి ప్రారంభించమన్నారు కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహా రెడ్డి మండలాధ్యక్షుడు శేఖర్ యాదవ్ రాయలసీమ పోలీసు కంప్లైంట్ అథారిటీ సభ్యులు నాగ శేషారెడ్డి వైసీపీ మండల కన్వీనర్ మార్తల ఓబులరెడ్డి గ్రామ సర్పంచ్ చంద్రుడు మార్కెట్ యార్డ్ చైర్మన్ చిలంకూరు పార్వతమ్మ బురెడ్డి గ్రామ వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


# రాష్ట్ర అభివృద్ధి ప్రజా సంక్షేమం చంద్రబాబుతోనే సాధ్యం

ప్రొద్దుటూరు డిసెంబర్ 10 ప్రభాతవార్త



రాష్ట్ర అభివృద్ధి ప్రజా సంక్షేమం చంద్రబాబు తోనే సాధ్యమని టీడీపీ ఇన్చార్జి జీవి ప్రవీణ్‌కుమార్ రెడ్డి సతీమణి మోనిక రెడ్డి సోదరి హరితారెడ్డి పెర్కొన్నారు. ఆదివారం ప్రొద్దుటూరు మండలం గోపవరం పంచాయతీ పరిధిలోని హౌసింగ్ బోర్డు కాలనీలో నిర్వహించిన బాబు ష్యూరిటీ భవిష్యత్తుకి గ్యారంటీ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు ఈ సందర్భంగా తెలుగుదేశం ప్రకటించిన పథకాలను ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హుస్సెన్ బాషా పఠాన్ బాషా, సంజీవ్ కుమార్,కిట్టు ద్వారకా నగర్, శ్రీనివాసుల రెడ్డి, మార్తల ప్రతాప్ రెడ్డి,ద్వారకనాథ్ రెడ్డి,రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి తాటి శ్రీనివాసులు యాదవ్, తమ్మిశెట్టి సురేంద్ర, భగత్ సింగ్ కాలనీ పట్నం మా భాష,పెన్నా నగర్ మజీద్,చౌటపల్లి శివ నరసింహులు, టీడీపీ నాయకులు కార్యకర్తలు నందమూరి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వసంతపేట శ్రీ చౌడేశ్వరి దేవి బిందెసేవ



ప్రొద్దుటూరు,డిసెంబర్ 10,ప్రభాతవార్త:

ప్రొద్దుటూరు పట్టణం వసం తపేటలో వెలసిన శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి బిందెసేవ ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్తీక మా సం చివరి వారంలో జరిగే జ్యోతి మహోత్సవాలలో భాగంగా ఆదివా రం ఉదయమే అమ్మవారి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ కమిటీ తొగట వీర క్షత్రియ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు బండారు సూర్యనారాయణ తెలిపారు. మధ్యాహ్నం నుండి అమ్మ వారి బిందెసేవ నిర్వహించామన్నారు. అనంతరం రాత్రి అమ్మ వారి జ్యోతి నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో బండారు సత్యనారాయణ, గంజికుంట తారకరామ, చౌడయ్య, రవి, కొండయ్య, రమణ,మోహన్, క్రిష్ణ పాల్గొన్నారు.

# వైభవంగా కడప నగర తొగట వీర క్షత్రియుల కార్తీక వనభోజన మహోత్సవం

కడప వైద్యవిభాగం, డిసెంబరు 10, ప్రభాతవార్త



తొగట వీర క్షత్రియ సంక్షేమ సంఘం కడప నగర శాఖ ఆధ్వర్యంలో ఆదివారం రాజంపేట రోడ్డు లోని కనుమలోపల్లిలో ఉన్న 108 శివలింగాల మహా శివుని సన్నిధిలో నిర్వహించిన తొగటవీర క్షత్రియుల కార్తీక వనభోజన మహోత్సవం వైభవంగా జరిగింది. వందలాది మందితో తొగటవీర క్షత్రియ కుల బాంధవులు ఉత్సాహంగా కుటుంబ సమేతంగా వనభోజన మహోత్సవంలో పాల్గొ న్నారు. 2024 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ముద్రించిన క్యాలెండరు ఆవిష్కరించారు. కడప నగర శాఖ అధ్యక్షులు కల్యా సుధాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లా నరసింహారావు, ప్రధాన కార్యదర్శి సుంకర రామచంద్రుడు, ఉమ్మడి శెట్టి సుబ్రమణ్యం, పల్లా బాల చౌడన్న, దొండ్ల రమణ, వెంకటస్వామి కులబాం ధవులను సాధనంగా ఆహ్వానించారు. కడప నగరశాఖ ఆధ్వర్యంలో క్రమం తప్పకుండా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తొగట వీర క్షత్రియ సంక్షేమ సంగం కడప నగర అధ్యక్షులు సుధాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహులు తెలిపారు. కార్యక్రమంలో 21వ డివిజన్ కార్పొరేటర్ మోత్కూరు సుజాత, మోత్కూరు సుబ్బరాయుడు, తొగటవవీరక్షత్రియ సంక్షేమ సంఘం కడప జిల్లా ప్రధాన కార్యదర్శి బండాశంకర్, ప్రొద్దుటూరు తొగటవీర క్షత్రియ ఉద్యోగులు వృత్తి నిపుణుల సంఘం అధ్యక్షులు ఈడెం లక్ష్మీనారాయణ, గోవిందు నాగరాజు, సీఆర్ఐ సునీల్, సంచినాదం ఆంజనేయులు, బొమ్మిశెట్టి చంద్రశేఖర్, బండారు శ్రీనివాసులు, గంజికుంట రఘురామయ్య, పల్లా వాగేష్, టేకూరి పుష్పంగద, పోలిశెట్టి రఘురామయ్య, పోలిశెట్టి రెడ్డయ్య పాల్గొన్నారు.

# నేడు దర్గా స్వామి ఆశ్రమంలో వనభోజన కార్యక్రమం

రామాపురం, డిసెంబరు 10, ప్రభాతవార్త

మండలంలోని నీలకంఠారావుపేట పంచాయతీ శ్రీ దర్బార్ సాయినగర్ నందు వెలసిన శ్రీ సద్గురు దర్గా స్వామీజీ, శ్రీసద్గురు మాతాజీ ఆలయంలో సోమవారం ఉదయం 10 గంటలకు వనభోజన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఢిల్లీ నుంచి వేద పండితులు సిద్దర్ప నంద స్వామీజీ బాలాజీ స్వామీజీ, బెంగళూరు నుంచి వేదపండితులు రుద్రాభిషేకాలు హాజరై కార్యక్రమాలు నిర్వహిస్తారన్నారు. కార్యక్రమానికి మండలం లోని ప్రజలే కాకుండా అన్నమయ్య, కడప జిల్లా, నెల్లూరు, చిత్తూరు, తిరుపతి జిల్లా నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరవుతున్నారన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలు భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# దుప్పట్లు పంపిణీ..

కడప కార్పొరేషన్, డిసెంబరు 10, ప్రభాతవార్త



రక్షణ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు మార్కెట్ యార్డు డైరెక్టర్ పల్లెకొండు సంపత్‌కుమార్, చైతల్య ఆధ్వర్యంలో యాచకులకు, కుష్టు వ్యాధిగ్రస్థులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు తెలుపుతూ క్రిస్మస్ మాసంలో సేవా కార్యక్రమాలతో పేదలకు ఆదుకోవడమే నిజమైన క్రిస్మస్ ఆనందం, ప్రతి ఒక్కరూ తమ సంతోషం కోసం వృధా ఖర్చులు చేయకుండా పేదలకు సహాయం చేసి అందులో ఉండే ఆనందాన్ని ఆత్మ సంతృప్తి చవిచూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో రత్న కారుణ్య పాల్గొన్నారు.

# మంత్రిని కలిసిన వైకాపా ఎస్సీసెల్ జిల్లా నేతలు

కడప కార్పొరేషన్, డిసెంబరు 10, ప్రభాతవార్త



సామాజిక సాధికారయాత్ర పర్యటనలో భాగంగా సాంఘిక శాఖా మంత్రి మేరువ నాగార్జున కడప ఎయిర్ పోర్టుకు విచ్చేశారు. వైఎస్ఆర్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు సీహెచ్ వినోద్‌కుమార్ మంత్రిని కలిశారు. శాలువా కప్పి సత్కరించారు. మంత్రిని కలిసిన వారిలో వైసీపీ నేతలు లక్ష్మీనారాయణ, లారెన్స్, బాషా పాల్గొన్నారు.

# వినియోగదారులు తమ హక్కులపై అవగాహన పొందాలి

రాయచోటి రూరల్, డిసెంబరు 10, ప్రభాతవార్త



వినియోగదారులు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని ఏపీ సీఆర్పీఎఫ్ సిబ్బంది దర్బార్, రవి శంకర్, వీఆర్డీఎస్ సురేంద్రరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం కస్ట్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం (ఏపీసీఆర్‌పీఎఫ్) ఆధ్వర్యంలో సంబేపల్లిలోని కేజీబీవీ గురుకుల పాఠశాల దేవపట్ల గురుకుల పాఠశాలలలో విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వస్తువులు, ఉత్పత్తులు, నాణ్యత పరిమాణం, స్వచ్ఛత, ధర గురించి తెలియజేసే హక్కు వినియోగదారుల హక్కు అన్నారు. వినియోగదారులు దోపిడీకి పాల్పడే అన్యాయమైన వాణిజ్య పద్ధతులకు వ్యతిరేకంగా పరిష్కారం కోరే హక్కు అని తెలిపారు. కార్యక్రమంలో సుండుపల్లి ఈసీ మెంబర్ సిద్దయ్య, పాఠశాలల సిబ్బంది శ్రీకల, కళావతి, పావని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్సైపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

## – బీజేపీ డిమాండ్



జమ్మలమడుగు, డిసెంబరు 10, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు పట్టణం వన్‌టౌన్ పీఎస్‌లో పనిచేసే మహిళా ఎస్సై మహిళా ఎస్సై హైమావతి అర్ధరాత్రి విధుల్లో ఉండగా ఆమెపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని బీజేపీ ఎస్సీ మోర్చా స్టేట్ మీడియా కన్వీనర్ మేకల ఆంజనేయులు డిమాండ్ చేశారు. జమ్మలమడుగు పట్టణం ఎస్సీ కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో మేకల ఆంజనేయులు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అధికార పార్టీ నాయకులు ఇష్టానుసారంగా ఇసుకను కొల్లగొడుతున్నా రని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఇసుక తవ్వకాలు ఆపాలని ఆదేశించినా పట్టించుకోకుండా ఇసుక తవ్వకాలు జరుపుతున్నారు. ముఖ్యంగా వేసవిలో పెన్నానది పరివాహక ప్రజలకు తాగునీరు లేకుండా రైతులకు సాగునీరు లేకుండా పోయే ప్రమాదం ఏర్పడుతోందని జమ్మలమడుగు మండలం గూడెం చెరువు, అంబవరం గ్రామాల్లో గ్రావెల్ ఎర్రమట్టి యథేచ్ఛగా తవ్వుకొని అమ్ముకుంటుంటే రెవెన్యూ మరియు ఎస్ఈబీ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఇసుకాసురులపై కఠిన చర్యలు తీసుకొని ప్రకృతి వనరులు కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బబీజేపీ నాయకులు భాస్కర్, సుధాకర్, నాగరాజు, చంటి, కుళాయ్, షఫీ పాల్గొన్నారు.

## నాటు సారా కలిగిన మహిళ అరెస్ట్

తంబళ్లపల్లె, డిసెంబరు 10, ప్రభాతవార్త:



ఓ గిరిజన మహిళ 10 లీటర్ల నాటు సారా అమ్మకం చేస్తుండగా పోలీసులకు చిక్కి కటకటాలపాలైన సంఘటన ఆర్ఎస్ తాండా పంచాయతీలో చోటు చేసుకుంది. ఆర్ఎస్ తాండాకు చెందిన బుక్కే నాగమ్మ(56) ఆదివారం గ్రామ సమీపంలో 10 లీటర్ల నాటు సారా అమ్మకానికి ప్రయత్నిస్తుండగా తంబళ్లపల్లె పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు. ఆమెపై కేసు నమోదు చేసి రిమాండ్ తరలిస్తున్నట్లు ఎస్సై లోకేష్‌రెడ్డి విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటు సారా అమ్మకాలు చేసి నేరస్థులుగా మహిళలు రావడం బాధాకరమని ఇప్పటికైనా ప్రతి ఒక్కరూ చైతన్యం పొంది బతకాలంటే మార్గమే లేదా కనీసం ఉపాధి హామీ పనికి వెళ్తే రూ.300 ఇస్తారు.ఆ డబ్బుతో కూలీలు గౌరవంగా జీవించలేదా. ప్రతి ఒక్కరూ మారి అసాంఘిక కార్యక్రమాలతో నేరస్థులుగా మారవద్దని హితవు పలికారు.

## అటవీ క్షేత్రాధికారుల సంఘం అధ్యక్షుడిగా మదన్‌మోహన్‌రెడ్డి

బి.కొత్తకోట, డిసెంబరు 10, ప్రభాతవార్త:



తిరుపతి అటవీశాఖ పరిధి సంబంధించి అటవీ క్షేత్రాధికారుల సంఘం అధ్యక్షుడిగా మదనపల్లి రేంజర్ ఆఫీసర్ కె.మదన్‌మోహన్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం తిరుపతిలో జరిగిన అటవీశాఖ చైత్ర అధికారుల అసోసియేషన్ ఎన్నికల్లో వైస్ ప్రెసిడెంట్‌గా సుదర్శన్‌రెడ్డి, ట్రెజరర్‌గా నారాయణ, సెక్రటరీగా లక్ష్మీపతి, జాయింట్ సెక్రటరీగా మాధవి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గం తిరుపతి, సీసీఎఫ్‌ను కలిసి తమను ఎంపిక చేయడంలో సహకరించిన ఆయనకు కృతజ్ఞతలు తెలిపి భవిష్యత్తులో అటవీశాఖ క్షేత్రాధికారుల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

## 26న మదనపల్లెలో కురబ వార్షికోత్సవ వేడుకలు

### రాష్ట్ర అధ్యక్షులు జబ్బల శ్రీనివాసులు



మదనపల్లె, డిసెంబర్ 10 ప్రభాతవార్త :

పట్టణ సమీపంలోని రామతులసి కళ్యాణ మండపంలో ఈనెల 26న రాష్ట్ర కురబ, కురమ, కురవ సంఘం ఆధ్వర్యంలో 8వ వార్షికోత్సవ వేడుకలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు జబ్బల శ్రీనివాసులు తెలిపారు. ఆదివారం రాష్ట్ర కురబ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శ్రీ భక్తశ్రేష్ట కనకదాస్ 536వ జయంతి సందర్భంగా వార్షికోత్సవ వేడుకలు నిర్వహించనున్నట్లు తెలిపారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి కురబ, కురమ, కుల వృత్తుల ప్రజాప్రతినిధులు ముఖ్య అతిధులుగా విచ్చేస్తారన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి కురబలు ఈ వేడుకలకు విచ్చేయనున్నట్లు తెలిపారు. వైకాపా ప్రభుత్వంలో కురబలకు అన్ని విధాల న్యాయం జరుగుతుందతన్నారు. గత టిడిపి హాయంలోనే కురబలు అన్ని విధాల నష్టపోయారన్నారు. కురబలు రాజకీయంగా చైతన్యం పొందినపుడే అన్ని విధాల అభివృద్ధి చెందుతారన్నారు. రాజకీయ పార్టీలకు అతీతంగా కురబలు అందరూ ఈ వార్షికోత్సవ వేడుకలకు విచ్చేయాలని కోరారు. అనంతరం వార్షికోత్సవ వేడుకలకు సంబంధించి కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గుడి రామాంజులు, తంబళ్ళపల్లె అధ్యక్షులు గుడే శ్రీనివాసులు, నాయకులు ఓబన్న, రెడ్డప్ప, రవి, రామాంజులు, చంద్రశేఖర్,జబ్బల రవి,చిన్నప్ప పాల్గొన్నారు.

## 27నుంచి మున్సిపల్ కార్మికులు సమ్మె



మదనపల్లె, డిసెంబర్ 10 ప్రభాతవార్త :

మున్సిపల్ కార్మికులు ఈనెల 27నుంచి సమ్మెబాట చేపట్టనున్నట్టు రాష్ట్ర మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వి.సురేష్‌కుమార్ తెలిపారు. ఆదివారం వర్కర్స్ యూనియన్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఆయన మాట్లాడుతూ మున్సిపల్ రంగంలో పనిచేస్తున్న అవుట్‌సోర్సింగ్ ఉద్యోగ కార్మికులను ప్రభుత్వం రెగ్యులర్ చేయాలని సమాన పనికి, సమాన వేతనం ఇవ్వాలన్నారు. ఇంజనీరింగ్ కార్మికులకు సంబంధించి జీఓనెంబర్ 30ని సవరించి వేతనాలు పెంచాలన్నారు. డ్రైవర్లకు,స్వీపర్లకు హెల్త్ అలెవన్స్‌లు కల్పించాలన్నారు. కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలన్నారు. సమస్యలు పరిష్కారం కాని ఎడల సమ్మెబాట చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగరాజు, రత్నమ్మ, వాసు, మదు, వృద్విరాజ్, నాగరాజు, లోకేష్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## జనసేన సిద్ధాంతాల పార్టీ

### నాయకులు శ్రీరామ రామాంజనేయులు



మదనపల్లె, డిసెంబర్ 10 ప్రభాతవార్త :


జనసేన పార్టీ సిద్దాంతాల పార్టీ అని ఆ పార్టీ నియోజకవర్గ నాయకులు శ్రీరామ రామాంజనేయులు తెలిపారు. ఆదివారం జనసే న తెలుగుదేశం ఇంటింటా ప్రచారంలో భాగంగా వివేకా నందస్కూల్, పెద్దట్యాంకు, గాలిమిషన్ ప్రాంతాల్లో ఇంటింటా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో జనసేన పార్టీని ఆదరించి గెలిపించాలని కోరారు. ప్రభుత్వం చేపుడుతన్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించా రు. తెలంగాణ తరహాలో రాష్ట్రంలో కూడా ప్రజలు మార్పుకోరినపుడే రాష్ట్రం అ న్ని విధాల అభివృద్ధి చెందుతుందన్నారు. జనసేన, టిడిపి ఉమ్మడిగా అధికారం చేపడితే పేదలు అన్ని విధాల లబ్ధిపొందుతారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దారం అనిత, నాయకులు హాసిం, కిరణ్‌కుమార్‌రెడ్డి, రెడ్డప్ప, క్రిష్ణమూర్తి, శంకర తదితరులు పాల్గొన్నారు.

## బాబుషూరిటి భవిష్యత్తుకు గ్యారింటి

### టిడిపి పార్లమెంటరీ నేత ఆర్‌జె.వెంకటేష్

మదనపల్లె, డిసెంబర్ 10 ప్రభాతవార్త :

బాబు షూరిటి భవిష్యత్తుకు గ్యారింటి అన్న కార్యక్రమాన్ని తెలుగుదేశంపార్టీ రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్‌జె.వెంకటేష్ నిర్వహించారు. ఆదివారం నియోజకవర్గంలోని నిమ్మనపల్లె మండలంలో ఆయన స్థానిక నాయకులతో కలసి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపిస్తే మినీ మ్యాన్‌పేస్టులో పొందుపరిచిన అంశాలన్నీ అమలు అవుతాయన్నారు. ప్రతి రైతులకు రూ.20వేలు ఆర్థికసాయం, యువగళం పేరుతో రూ.20లక్షల ఉపాధి, 18నిండిన ప్రతి మహిళకు నెలకు రూ.1500, ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్స్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, తల్లి వందనం



ఇలాంటి పథకాలు అమలవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాటకొండ మధుబాబు, పూలమురళి, జికె.వెంకటరమణ, మాజీ ఎంపిటిసి రెడ్డన్న, మార్పురి మహేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## గోవర్ధన్‌గిరిలో యాదవ ఉద్యోగుల ఆత్మీయ సమావేశం

మదనపల్లె, డిసెంబర్ 10 ప్రభాతవార్త :



పట్టణ సమీపంలోని అనపగుట్ట శ్రీవారినగర్ వద్ద వెలసియున్న గోవర్ధనగిరిలోని శ్రీక్రిష్ణ ఆలయ ఆవరణంలో యాదవ ఉద్యోగులు ఆత్మీయ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం కార్యవర్గ అధ్యక్షులు వెంకటయ్య, కుమార్‌లు మాట్లాడుతూ యాదవ కులంలో పిల్లలకు చదువు, ఉద్యోగ, నైపుణ్యతలో శిక్షణ, చదువుకోసం ఉపయోగపడే పుస్తకాలు ఉచితంగా అందజేస్తామన్నారు. సాఫ్ట్‌వేర్, సివిల్స్‌లో రాణించే వారికి ఉచితంగా శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు వచ్చేందుకు సహకరిస్తామన్నారు. అనంతరం పదవీవిరమణ పొందిన యాదవ ఉద్యోగులకు సన్మానించారు. కార్యక్రమంలో శ్రీక్రిష్ణయాదవ్ సంఘం అధ్యక్షులు శంకర్‌యాదవ్, సభ్యులు పాల్గొన్నారు.

## మదనపల్లె డివిజన్‌లో కార్డెన్‌సర్చ్



మదనపల్లెక్రైం, డిసెంబర్ 10 ప్రభాతవార్త :

పట్టణంలోని నక్కలదిన్నెలో ఆదివారం ఉదయం పోలీసులు కార్డెన్‌సర్చ్ నిర్వహించారు. జిల్లా ఎస్‌పి క్రిష్ణారావు, డిఎస్‌పి కేశప్పల ఆదేశాల మేరకు నక్కల దిన్నె తాండా, మదనపల్లె తాలూకా పరిధిలోని నారామాకులతండా, ముదివేడు పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఎర్రమరెడ్డివారిపల్లె కాలనీలో నిర్వహించారు. పెద్దమండ్యం మండలం బండకిందపల్లె గ్రామ పరిసర ప్రాంతాల్లో కార్డెన్‌సెర్చ్ నిర్వహించి సుమారు 66లీటర్లు నాటుసారా, 15బస్తాలు సారాకు ఉపయోగించే చెక్క రికార్డులు సక్రమంగా లేని 13ద్విచక్రవాహనాలు స్వాధీనం చేసుకొని సుమారు 1300 లీటర్ల సారా ఊటను ధ్వంసం చేసినట్లు డిఎస్‌పి కేశప్ప తెలిపారు. సబ్ డివిజన్ పరిధిలోని అక్రమ సాటుసార స్థావరాలపై దాడులు చేసి కొంతమందిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపామని తెలిపారు. ఈ దాడుల్లో పట్టణ వన్‌టౌన్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ ఇన్‌చార్జ్, రెండవ పట్టణ సిఐ వలీబాషా, తాలూకా సిఐ శేఖర్, రూరల్ సిఐ శివాంజనేయులు, ములకలచెరువు సిఐ మధు, సబ్‌డివిజన్ పరిధిలోని ఎస్‌ఐలు, సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

## కరాటేలో ఢిల్లీ పబ్లిక్‌స్కూల్ విద్యార్థుల ప్రతిభ



మదనపల్లెక్రైం, డిసెంబర్ 10 ప్రభాతవార్త :

పట్టణంలోని ఢిల్లీ పబ్లిక్‌స్కూల్ విద్యార్థులు కర్నూల్‌లో జరిగిన దక్షిణ రాష్ట్రాస్థాయి కరాటేపోటీలలో విద్యార్థులు ప్రతిభ కనపరిచారు. కరాటే విద్యార్థులు ఏపి కరాటే అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ కోలా ప్రతాప్, ఫయాజ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ పోటీల్లో ప్రతిభ కనపరచి విద్యార్థులు 25బంగారు పతకాలు, 20 రజిత పతకాలు, 15 కాంస్యపతకాలు సాధించారు. ఈ పతకాలు సాధించిన విద్యార్థులను ఢిల్లీ పబ్లిక్‌స్కూల్ యాజమాన్యం అమృత, శ్రీదేవి, ప్రిన్సిపాల్ షహనాజ్, కరాటే ఆస్టర్ డాక్టర్ సదాశివ, విద్యార్థులను అభినందించారు.

## బెంచ్ చాంఫియన్‌షిప్‌లో మిట్స్ విద్యార్థి ప్రతిభ

కురబలకోట, డిసెంబర్ 10 ప్రభాతవార్త :



కురబలకోట మండలం అంగళ్ళుకు సమీపంలోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి బెంచ్ ప్రెస్ చాంపియన్‌షిప్‌లో రజిత పథకం సాధించినట్లు ప్రిన్సిపాల్ యువరాజ్ తెలిపారు. ఈ విద్యార్ధి సైన్స్ బిటెక్ మెకానికల్ ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం చదువుతున్న ఎం.సాయినాథ్‌నాయక్ ఆంధ్రా జోనల్ పురుషుల బెంచ్ ప్రెస్ చాంపియన్‌షిప్‌లో రజిత పథకం సాధించి ప్రతిభ కనపరిచారు. రాజమహేంద్రవరంలో గౌతమి వ్యాయామ కళాశాలలో జరిగిన చాంపియన్‌షిప్ లో 80కిలోల బరువును ఎత్తి ఈ విద్యార్థి ప్రతిభ కనపరిచినట్లు ఆయన తెలిపారు. ఈనెల 18నుంచి 21న లాల్‌బహుదూర్‌శాస్త్రీ స్టేడియంలో జరిగే పోటీలలో పాల్గొననున్నట్లు తెలిపారు. ప్రతిభ కనపరచిన విద్యార్థిని కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయభాస్కర్‌చౌదరి, ఈడి కీర్తి నాదేళ్ళ, పిజికల్ డైరెక్టర్ డాక్టర్ దామోదరన్, అధ్యాపకులు, విద్యార్థులు, అభినందనలు తెలియజేవారు.

## శ్రీగాయిత్రీ బ్రాహ్మణ సేవా సంఘం వారి కార్తీక వన మహోత్సవం



పీలేరు,డిసెంబరు 10 ప్రభాతవార్తః

శ్రీగాయిత్రీ బ్రాహ్మ ణ సేవా సంఘం వారి ఆధ్వర్యంలో కార్తీక మా సం సందర్భంగా శివరా మాపురంలోని శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ సమేత మ ల్లికార్జునస్వామి వారి దేవాలయం నందు కార్తీక వన మహోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఉద్యం స్వామివారికి రుద్రాభిషేకం, గణపతి హోమం, రుద్రహోమం, పూర్ణాహుతి, మంగళహారతి జరిగింది. స్వామి వారి ఉత్సవ విగ్రహాలు ఉద్యా ఫణీంద్రశర్మ ఇంటి వద్ద నుంచి ఊరేగింపుగా బయలు దేరి ఆలయంకు వచ్చినవి. ఉదయం 10 గంటలకు శ్రీ భ్రమరాంబ సమేత శ్రీమల్లికార్జున స్వామి వారి కళ్యాణోత్సవం కన్నుల పండుగగా జరిగింది. సంఘం సర్వసభ్య సమావేశం కార్తీక సమారాధన, సాంస్కృతిక కార్యక్రమాలు చివరిగా సాయంత్రం గార్గేయనదిలో బ్రాహ్మణ కుటుంబాలచే కార్తీక దీపోత్సవం అత్యంత వైభవంగా జరిగింది.కార్యక్రమంలో బ్రాహ్మణ సేవాసంఘం అధ్యక్ష, ఉపాధ్యక్ష, కార్యదర్శులు తెనాలి శేషగిరిరావు, తెనాలి రామసుబ్రమణ్యం, ఉద్యా ఫణీంద్ర శర్మ, ఆలూరు ఆదినారాయణశర్మ, తిరుపతి ఇంజేటి రఘునాధరావు, నగడిగడ్డ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మానవహక్కుల దినోత్సవం

పీలేరు, డిసెంబరు 10 ప్రభాతవార్తః



స్థానిక మాలమహానాడు కార్యాలయంలో జరిగిన సమావేశంలో అంతర్జాతీయ మానవహక్కుల దినోత్సవం సందర్భంగా మాలమహానాడు నాయకులతో మాట్లాడుతూ ప్రాథమిక హక్కుల దినోత్సవంతో పాటు ప్రాథమిక విదులు పాటించాలని పిలుపునిచ్చారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఐక్యరాజ్య సమితి సర్వప్రతినిధి సభ ప్రపంచ వ్యాప్తంగా పౌరహక్కుల పరిరక్షణకు ప్రతిజ్ఞ చేసింది. అదే సార్వత్రిక మానవ హక్కుల పరిరక్షణకు ప్రతిజ్ఞచేసింది. వ్యక్తుల ప్రాథమిక హక్కులను నిర్వహించిన ఆతీర్మానం మనుషులందరూ సమానులని స్పష్టీకరించింది. జాతి,వర్ణం, మతం, లింగం, బాష, పుట్టుక, సామాజిక హెదా, రాజకీయ బావాలు, అభిప్రాయాలు ఆస్తిపాస్తులతో సంబందం లేకుండా ప్రతి ఒక్కరు హక్కులకు రక్షణ లభించాలని ఉద్ఘాటిస్తోంది. మానవ హక్కులు చరిత్రలో మైలురాయి లాంటివని, అవి వెలువడి నేటికి 75 సంవత్సరాలు పూర్తైందన్నారు. ఈవిశేష సందర్భంగా స్వేచ్ఛ, సమానత్వాలను సంరక్షిస్తూ అందరికీ న్యాయాన్ని అందించాలని ప్రపంచ దేశాలకు ఐక్యరాజ్యసమితి పిలుపిస్తోంది. రాజకీయాధికారం శ్రీమంతుల పెరటి చెట్టుగా మారిపోయిన మనదేశంలో బడుగుల హక్కులు వధశాలలకు చేరుతున్నాయి. ఆహారం, ఆరోగ్యం, విద్య, ఉపాధి, మౌలిక సదుపాయాల పరంగా సంపన్నులకూ ఆపన్నులకు నడుమ అసమానతలు అధికమవుతున్నాయి. పదవుల్లో ఉన్నవారి అభిప్రాయాలే సత్యాలుగా చలామణి అవుతున్నాయి. సాధారణ ప్రజల భావ ప్రకనటా స్వేచ్ఛ చుట్టూ సర్కారీ తుమ్మ ముళ్ల మొలుచుకొస్తున్నాయి. వీటన్నింటి పుణ్యమా అని ప్రపంచ మానవ స్వేచ్ఛా సూచీ 2022లో 165 దేశాలకుగాను ఇండియా 112వ స్థానం దఖలు పడింది. చట్టబద్ధమైన పాలన, శాంతి భద్రతలు, మతవిశ్వాసాల్లో స్వేచ్ఛ, సంఘటిత ప్రజా ఉద్యమాలకు ఆవకాశాల వంటి ప్రమాణాల ఆధారంగా వివిధ దేశాలకు ర్యాంకులు కేటాయించే సూచీ అది. అందులో సాటి ఆసియా దేశాలు, జపాన్, సింగపూర్, మలేసియా, ఇండోనేషియా, నేపాల్, బూటాన్, ఫలిప్పిన్స్ , థాయ్‌లాండ్, తదితరాలకంటే భారతవని వెనుకపడింది. 2012 మావన స్వేచ్ఛా సూచీలో 152 దేశాలకు గాను 75వ స్థానంలో నిలిచిన ఇండియా - పదేళ్లలో అంతకంటే దిగువకు పడిపోయింది. భారతావని వెలిగిపోతోందంటూ నాయకులు ఒకపక్క జీడీపీ అంకెల గారడీని అద్భుతంగా ప్రదర్శిస్తున్నారు. కనీస జీవన ప్రమాణాలకు నోచుకోని ప్రజలెందరో మరోవైపు పేదరికపు చీకట్లో మగ్గిపోతున్నారు. రాజ్యాంగ ప్రసాదిత ప్రాథమిక హక్కులకు దూరమవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ జిల్లాల సహాయ కార్యదర్శి నగిరిమడుగు సుభాష్, జిల్లా ఉపాధ్యక్షులు జెట్టి మల్లికార్జున, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణికుమార్ పాల్గొన్నారు.

## హెల్త్ సెక్రటరీలకు హెల్త్ అసిస్టెంట్లుగా పదోన్నతి ఇవ్వాలి

### హెల్త్ సెక్రటరీస్ అసోసియేషన్

పీలేరు, డిసెంబరు 10 ప్రభాతవార్తః




గత నాలుగు సంవత్సరాలుగా గ్రామ, వార్డు, సచివాలయాల్లో పనిచేస్తున్న హెల్త్ సెక్రటరీలకు గ్రేడ్-3 నుంచి మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్‌గా ప్రమోషన్లు ఇవ్వాలని ఆన్‌లైన్ యాప్‌లు కుదించి పనిభారం తగ్గించాలని, ఏపీగ్రామ వార్డు సచివాయల హెల్త్ సెక్రటరీస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి లీలావతి, ఉప ప్రధాన కార్యదర్శి సాంబశివ కోరారు. ఆదివారం స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో గ్రామ వార్డు సచివాలయ హెల్త్ సెక్రటరీల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ, వార్డు సచివాలయ హెల్త్ సెక్రటరీలు గత నాలుగు సంవత్సరాలుగా సాధారణ బదిలీలు లేక ఇబ్బంది పడుతున్నారని సచివాలయాల్లో పనిచేస్తున్న ఇతర ఉద్యోగులకు బదిలీలు అవకాశం కల్పించాలని, హెల్త్ సెక్రటరీలకు మ్యాచ్‌వల్ బదిలీలు ఇచ్చారని దీని వల్ల ఎలాంటి ఉపయోగం లేదని, సాధారణ బదిలీలు అవకాశం కల్పించాలని కోరారు. ఆన్‌లైన్ యాప్‌లు ఎక్కువగా ఉండటం కారణంగా హెల్త్ సెక్రటరీలు, గర్భవతులకు పసిపిల్లలకు ప్రజలకు చేయాల్సిన పనులు ఆలస్యం అవుతందని అధికారులు షోకాజ్ నోటీసులు జారీచేస్తున్నారన్నారు. యూనిఫాం, అలవెన్సులు ఇవ్వాలని నాలుగు సంవత్సరాలుగా సమస్యలు రాష్ట్రస్థాయిలో అధికారుల దష్టికి తీసుకుపోతున్నా పరిష్కారానికి నోచుకోలేదన్నారు. ఈ కార్యక్రమంలో రామదేవి, దివ్య, దీపిక, ఏఐటీయూసీ పీలేరు నియోజకవర్గ కార్యదర్శి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ, తెదేపాలకు రాష్ట్రాన్ని పాలించే సామర్థ్యం లేదు

### రూల్ ఆంధ్రా సదస్సులో పీటీఎం శివప్రసాద్




పీలేరు, డిసెంబరు 10 ప్రభాతవార్తః

రాష్ట్రాన్ని పాలింటచే ప్రతిభ- సామర్థ్యం వైసీపీ, తెదేపాలకు ఎంతమాత్రం లేదని వీసీకే పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీటీఎం శివప్రసాద్ తెలిపారు. ఆదివారం ఓ ప్రయివేటు ఫంక్షన్ హాల్‌లో రూల్ ఆంధ్రా పేరుతో వీసీకే పార్టీ జిల్లా సదస్సు జరిగింది. ఈసందర్భంగా రాష్ట్ర సహాయ కార్యదర్శి పాలకుంట శ్రీనివాసులు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి శివప్రసాద్ ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో ఏడు దశాబ్దాలుగా రాష్ట్రాన్ని పాలిస్తున్నారని వీరి ఏలుబడిలో పేదరికం, నిరుద్యోగం, అవినీతి పెరిగిపోయిందని సహజవనరుల దోపిడీ యధేచ్ఛగా కొనసాగుతోందన్నారు. రాష్ట్రంలో వ్యవసాయ సంక్షోభం, పారిశ్రామిక మాంధ్యం,నిరుద్యోగులు, రైతుల ఆత్మహత్యలు, కుల మత హింస, ఆడవాళ్లపై అఘాయిత్యాలు, ఈరాష్ట్రాన్ని పాలించే సామర్థ్యం, ప్రతిభ వైసీపీ, తెదేపాలకు లేదని నిరూపించాయని చెప్పారు. రాష్ట్రంలో సామాజిక సంక్షేమం అభివద్ది జరగాలంటే మెజారిటీ ప్రజలైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, కాపుల నేతత్వంలో ప్రభుత్వం ఏర్పడాల్సి ఉందని చెప్పారు. ఈనేపథ్యంలో ఎస్సీల, ఎస్టీ, బీసీ, మైనారిటీ, కాపులను సన్నద్ధం చేయడానికి రూల్ ఆంధ్రా పేరుతో అన్ని జిల్లాల్లో రాజకీయ చైతన్య సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లా సదస్సులు పూర్తికాగానే రాష్ట్ర స్థాయిలో మహాచైతన్య సదస్సు నిర్వహించి ఎన్నికల కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. వీసీకేపార్టీ అధినేత డాక్టర్ తిరుమావళవన్ నేతత్వంలో తమిళనాడులో ఇద్దరు ఎంపీలు, నలుగురు ఎమ్మెల్యేలు 1050 మంది స్థానిక సంస్థల ప్రతినిధులు తమ పార్టీ నుంచి గెలిచారి ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, కాపులకు స్వతంత్ర రాజకీయ అధికారం సాధించే దిశగా వీసీకే పార్టీ క్రియాశీలకంగా పనిచేస్తున్నదని కావున బహుజనులంతా వీసీకే పార్టీలో చేరి ఆంధ్రప్రదేశ్‌లో బహుజన ప్రభుత్వం ఏర్పాటులో భాగస్వాములు కావాలని విజ్ఞప్తిచేశారు. ఈసదస్సులో పాలకుంట శ్రీనివాసులు, చంద్రయ్య, గణపతి, కేవీ.రమణ, ముత్యాల మోహన్, తాతయ్య, పీర్‌బాషా, కష్ణయ్య, నాగరాజ, మల్లికార్జున, నారాయణ, రమణ, బాలకష్ణ, సచిన్, సింగన్న తదితరులు పాల్గొన్నారు.

## నాటుసారా అమ్ముతున్న వ్యక్తి అరెస్టు

నిమ్మనపల్లె, డిసెంబర్ 10 ప్రభాతవార్త :



నిమ్మనపల్లె మండలంలోని ముష్టూరు గ్రామం గౌనివారిపల్లెలో నాటుసారా విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్టుచేసినట్లు పోలీసులు తెలిపారు. ముష్టూరు గ్రామానికి చెందిన గౌనివారి పల్లెలో శ్రీరాములు(60) అనే వ్యక్తి పట్టుకొని అరెస్టుచేసి అతని వద్ద నుంచి 12లీటర్ల సారాను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## పూర్వవిద్యార్థుల ఆత్మీయసమ్మేళన కార్యక్రమం

కేవి.పల్లె, డిసెంబరు 10 ప్రభాతవార్తః



మండలంలోని గ్యారంపల్లె గురుకుల పాఠశాలలో ఆదివారం ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా 40 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా ఈకార్యక్రమం నిర్వహించారు. 40 బ్యాచ్‌లకు సంబంధించిన విద్యార్థులు హాజరైనారు. ఈసందర్భంగా వారు ఆత్మీయంగా పలకరించుకున్నారు. గురుకుల పాఠశాల ఏర్పాటుకు కషిచేసిన దాత గ్యారంపల్లెకు చెందిన రెడ్డెప్పరెడ్డి విగ్రహాన్ని ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల, పాఠశాలల ప్రిన్సిపాల్ చెన్నకేశవులు, బ్రహ్మాజి, విశ్రాంత ప్రిన్సిపాళ్లు ఓబయ్య, ఎన్.వి.రమణ, ఆనంద్ బాబు, పూర్వ విద్యార్థులు రవిబాబు, భాస్కర, మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

## అదిష్టానం నిర్ణయమే శిరోధార్యం

### టిక్కెట్ ఎవరికి వచ్చినా కలిసి పనిచేస్తాం: బత్యాల, పోలి సుబ్బారెడ్డి భేటీ



రాజంపేట అర్బన్, డిసెంబరు 10 ప్రభాతవార్త

తెలుగుదేశంపార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు నిర్ణయమే శిరోధార్యమని, టిక్కెట్ ఎవరికి వచ్చినా కలిసి పని చేస్తామని అసెంబ్లి ఇన్‌ఛార్జి బత్యాల చెంగల్‌రాయులు పేర్కొన్నారు. ఆదివారం మాజీ మార్కెట్‌కమిటి ఛైర్మన్ పోలి సుబ్బారెడ్డి నివాసంలో బత్యాల అల్పాహార విందుకు వెళ్లారు. ఈ సందర్భంగా వారి మధ్య టిక్కెట్ విషయమై జరిగిన చర్చలో పరస్పర అంగీకారంగా ఇద్దరు మాట్లాడినట్లు సమాచారం. టిక్కెట్ ఎవరికి ఇచ్చినా కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.అదిష్టానం ఆదేశానుసారం నడుచుకోవాల్సిందేననిపేర్కొన్నట్లు తెలిసింది.

## సకాలంలో జీతాలు చెల్లించడానికి చర్యలు తీసుకోండి : బీటీఏ

రాయచోటి రూరల్, డిసెంబరు 10, ప్రభాతవార్త:

ఉపాధ్యాయులందరికి సకాలంలో జీతాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని బహుజన టీచర్ల అసోసియేషన్, అన్నమయ్య జిల్లా అధ్యక్షులు రాయచోటి రవిశంకర్, ప్రధాన కార్యదర్శి కల్లూరు శ్రీనివాసులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు అబ్దుల్ రజాక్ డిమాండ్ చేశారు. ఆదివారం అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటిలోని బీటీఏ కార్యాలయంలో ఉపాధ్యాయులకు జీతాలు నెలలో 15వ తేదీ వచ్చినా అకౌంట్‌లో జమ కాని సందర్భాలు ఉన్నాయని దాని కారణంగా బ్యాంకు రుణాలు సకాలంలో చెల్లించలేక చెక్‌బౌన్స్‌లు కావడం వ్యక్తిగత సిబిల్ స్కోరు పడిపోవడం వల్ల ఉపాధ్యాయులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కావునా ఉపాధ్యాయులందరికీ 1వ తేదీన జీతాలు అందేవిధంగా చర్యలు తీసుకోవాలని వారన్నారు. అలాగే ఉపాధ్యాయులకు బకాయి పడ్డ డీఏలు, ఆర్జిత ఉపాధ్యాయులకు బకాయిపడ్డ డీఏలు మంజూరు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బీటీఏ జిల్లా సంయుక్త కార్యదర్శి మిద్దెచెన్నుగారి చిన్న చెంద్రాయుడు, రెడ్డయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లం రామచంద్రలు పాల్గొన్నారు.

## ఘనంగా రెడిసేవా సంఘం వనభోజనాలు



బద్వేలు అర్బన్ , డిసెంబర్10 ప్రభాతవార్త :

పట్టణంలోని రెడ్డి సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన వన భోజనాల కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్సీ గోవిందరెడ్డి ,మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, పంచాయ తీరాజ్ రూరల్ డెవలప్‌మెంటు ప్రభుత్వ సలహాదారులు నాగార్జునరెడ్డి, జిల్లా సమగ్రశిక్ష ప్రాజెక్టు అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్‌రెడ్డి , అంబేద్కర్ యూనివర్సిటి ఓసీ సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు కె. వెంకట సుబ్బారెడ్డి లు మాట్లాడుతూ రెడ్డి సేవా సంఘం రానున్న కాలంలో మిగతా సంఘాలకు ఆదర్శ ప్రాయంగా నిలుస్తూ మరిన్ని సేవా కార్యక్రమాలకు నాందిపలుకుతోందని, ప్రతి ఒక్కరు సేవాభావంతో పనిచేయాలని, అదేవిధంగా రెడ్డి కమ్యూనిటి మధ్య ఆహ్లాదకరమైన, ఆరోగ్యకరమైన పోటీతత్వం ఉండాలే తప్ప వ్యక్తిగత పోటీతత్వం ఉండరాదన్నారు.ఈ ఐక్యత ఇలాగే కొనసాగాలని ఆకాంక్షించారు. అలాగే ఎంతోమంది రెడ్డి కులస్తులు పాలకులుగా మంచి పేరు ప్రతిష్టలు పొందారన్నారు. రెడ్డి అనేది ఒక కులం కాదని పదిమంది సహాయం చేసే గుణమాన్నరు.ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీదేవి, రెడ్డి సేవాసంఘం అధ్యక్షులు గంగసాని సాంబ శివారెడ్డి, , తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్ వల్ల పంట దెబ్బతిన్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

### – బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మీదేవి



ఖాజీపేట, డిసెంబర్ 10ప్రభాతవార్త:

మిచౌంగ్ తుఫాన్ కారణంగా ఖాజీపేట మండలంలో నష్టపోయిన ప్రతి రైతును రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని కడప జిల్లా బిజెపి ఉపాధ్యక్షురాలు లక్ష్మీదేవి డిమాండ్ చేశారు. మీచౌంగ్ తుఫాన్ కారణంగా దెబ్బతిన్న పంటలను ఆమె పరిశీలించి రైతులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరుగాలం కష్ట పడి పంట చేతికి వచ్చే సమయానికి తుఫాన్ కారణంగా పంటలన్ని తుడిచిపెట్టుకు పోవడంతో అన్నదాత కుదేలరయ్యారని పేర్కొన్నారు. దీనికి రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించి కంటి తుడుపు చర్యలు కాకుండా పూర్తిస్థాయిలో నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతుల పక్షాన ఎల్లవేళలా అండగా బారతీయ జనతాపార్టీ ఉంటుందని రైతులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మీదేవి, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లూథరన్ చర్చిలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు

రైల్వేకోడూరు రూరల్, డిసెంబరు 10 ప్రభాతవార్త



రైల్వేకోడూరు పట్టణంలోని సౌత్ ఆంధ్ర లూథరన్ చర్చినందు ఆదివారం ముందస్తు క్రిస్మస్ వేడుకలను అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చర్చి యందు ఉన్న యువతి యువకులు క్రీస్తు పుట్టుక, క్రిస్మస్ వేడుక తదితర వాటిపై ప్రత్యేక గతాలాపనను నిర్వహించారు. వీరు ఆలపిస్తున్న పాటలకు చర్చికి వచ్చిన క్రైస్తవ భక్తులు ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాలెం భాను, వి.ప్రభాకర్, వి.రాజారత్నం, చంద్ర, సాల్మన్, పుష్పరాజ్, ప్రకాష్‌తో,ప్రముఖులు పాల్గొన్నారు.

## ఉరేసుకొని రిటైర్డ్ ఉద్యోగి ఆత్మహత్య

కడప క్రైం, డిసెంబరు 10, ప్రభాతవార్త:

కడప నగరంలోని తాలూకా పోలీసు స్టేషన్ పరిధిలో ప్రకృతినగర్‌లో నివాసం ఉంటున్న బలరామరాజు(62) అనే రిటైర్డ్ ఉద్యోగి అనారోగ్యంతో ఇంటిలో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈయన ప్రభుత్వ బాలుర గృహంలో సూపర్‌వైజర్‌గా పని చేసూత పదవీ విరమణ పొందారు. ఏడాది కాలంగా మొలల వ్యాదితో బాధపడేవారు. వైద్యం చేయించుకున్నా నయం కాకపోవడంతో తీవ్ర మానసిక వేదనకు గురయ్యాడు.ఈనెల 9వ తేదీ రాత్రి ఇంటిలో ఎవరూ లేని సమయంలో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ప్రస్తుతం ఇతనికి భార్య జయప్రదమ్మ, కుమార్తె అనస్తీసియా డా.సురేఖ ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తాలూకా ఏఎస్సై వెంకటేష్ తెలిపారు.

# డబ్బులు ఇవ్వలేదని ఘర్షణ

**– నలుగురిపై కేసు నమోదు**

**రామాపురం, డిసెంబరు 10, ప్రభాతవార్త:**

మండలంలోని నల్లగుట్టపల్లి పంచాయతీ బీసీ కాలనీకి చెందిన పసుపులేటి రామచంద్రపై అదే గ్రామానికి చెందిన ముక్కుపోగు శీను, బుగ్గయ్య, చిట్టెమ్మ, గణేష్‌లు శనివారం రాత్రి డబ్బులు ఇవ్వలేదని ఘర్షణ పడ్డారు. ఈ ఘర్షణలో పసుపులేటి రామచంద్రాకు తీవ్రంగా గాయాలైనట్లు ఎస్సై కొండారెడ్డి తెలిపారు. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. రామాపురం మండలం నల్లగుట్ట పల్లె పంచాయతీ బీసీ కాలనీకి చెందిన పశుపులేటి రామచంద్ర (లారీ డ్రైవర్) అదే గ్రామానికి చెందిన ముక్కుపోగు శీను, రామచంద్రకు అప్పుగా రూ.7500 ఇచ్చారని డబ్బులు ఇవ్వకపోవడంతో శీనుతో పాటు బుగ్గయ్య, చిట్టెమ్మ, గణేష్‌లు తనపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచారని బాధితుని బంధువులు తెలిపారు. చికిత్స నిమిత్తం శనివారం రాత్రి కడప రిమ్స్‌కు తరలించారు. కేసు నమోదు చేసి రామాపురం పోలీసు స్టేషన్‌కు బదిలీ చేసినట్లు ఎస్సై తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కొండారెడ్డి తెలిపారు.

# 16న టెన్నికాయిట్ ఎంపికలు

**పులివెందుల, డిసెంబరు 10, ప్రభాతవార్త:**

రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ పోటీలలో పాల్గొనడానికి వైఎస్ఆర్ జిల్లా జట్టును 16వ తేదీ శనివారం ఉదయం 11 గంటలకు డియస్ఏ క్రీడా మైదానంలో ఎంపిక చేస్తున్నట్లు ఉమ్మడి కడప జిల్లా టెన్నికాయిట్ కార్యనిర్వాహక కార్యదర్శి మంజు ఒక ప్రకటన లో తెలిపారు. ఉమ్మడి కడప జిల్లాకు చెందిన 15 సంవత్సరాల నిండిన పురుష మహిళల క్రీడాకారులు ఈ ఎంపికలో పాల్గొనవచ్చని మంజు పేర్కొన్నారు.. డిసెంబర్ 28 29 30 తేదీలలో శ్రీకాకుళం జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో ఎంపికైన క్రీడాకారులు పాల్గొనవలసి ఉంటుందని ఒక ప్రకటనలో తెలిపారు.. రవాణా చార్జీలు ట్రాన్స్పోర్ట్ అలివేన్సులు అసోసియేషన్ భరిస్తుందని పేర్కొన్నారు.. ఒరిజినల్ ఆధార్ కార్డు రెండు ఫొటోస్ తో హాజరు కావాలని కోరారు.

# మతం కన్నా.. మానవత్వం గొప్పది

**– అయ్యప్ప స్వాములకు భిక్ష కార్యక్రమం**


**– మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఫారూక్ షిబ్లి**

**రాయచోటి రూరల్, డిసెంబరు 10, ప్రభాతవార్త:**

భిన్నత్వంలో ఏకత్వం దేశ ప్రగతికి మూలం అనే సిద్ధాంతాలతోనే మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టిందని మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర వ్యవస్థాపకులు ఫారూక్ షిబ్లీ అన్నారు. ఆదివారం ఆయన రాయచోటి నియోజకవర్గ టీడీపీ నేత మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, రాయచోటి డివిజన్ డీఎస్పీ మహబూబ్ బాషా, అర్బన్ సీఐ సుధాకర్‌రెడ్డిలు కలిసి మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో రాయచోటి పట్టణ పరిధి లోని సుద్దలవాండ్లపల్లె రోడ్డులో గల మణికంఠగిరి వెలసిన అయ్యప్పస్వామి ఆలయం వద్ద మాలధారణ ధరించిన అయ్యప్ప స్వాములకు భిక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి ఆలయ నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికారు. అతిథులుగా హాజరైన వారికి స్వామి వారి దర్శనం కల్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో గురుస్వాములైన బసిరెడ్డి, సురేష్, జయశంకర్ స్వాములను దుశ్శాలువాతో సన్మానించి పూలమాలతో సత్కరించారు. అనంతరం అయ్యప్ప స్వాములకు భిక్ష కార్యక్రమాన్ని ప్రారంభించి వారితో కలిసి సహపంక్తి బోజనం చేశారు. దాతల సహకారంతో అయ్యప్పస్వామి ఆలయాన్ని ఏర్పాటు చేసి మాలధారణ ధరించిన స్వాములకు వసతి సౌకర్యాలతో పాటు భిక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్న ఆలయ నిర్వాహకులకు తమ మైనార్టీ నాయకుల పరిరక్షణ సమితి తరుపున ప్రత్యేకమైన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ క్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు ఫారూక్ షిబ్లీతో పాటు సభ్యులు సగీర్, ఇమ్రాన్, మస్తాన్, ఆసీఫ్, సాహుల్, మహ్మద్ అలీ, షరీఫ్, అమీర్, జాన్, పెద్దఎత్తున అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# బాబు షూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ

**– టీడీపీ ప్రధాన కార్యదర్శి కిశోర్‌కుమార్‌రెడ్డి**



**కలికిరి, డిసెంబరు 10, ప్రభాతవార్త:**

రాబోయే ఎన్నికల్లో తెదేపాను గెలిపించాలని పీలేరు నియోజకవర్గం తెదేపా ఇన్‌ఛార్జి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి గ్రామ ప్రజలను కోరారు. ఆదివారం మర్రికుంట పల్లె పంచాయతీ వీరవాండ్లపల్లె, వంకగడ్డపల్లె, కడిగవాండ్లపల్లె, మర్రికుంటపల్లె రోడ్లలో బాబు ష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని కిశోర్‌కుమార్‌రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. మర్రికుంటపల్లె పంచాయతీని అభివృద్ధి చేసిన ఘనత తమ నల్లారి కుటుంబానిదే అని గ్రామస్థులకు వివరించారు. మహిళలకు, రైతులకు, ప్రజలకు సంక్షేమ పథకాలు ఉద్యోగ అవకాశాలు రావాలంటే తెదేపాను గెలిపించి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడును పీలేరు నియోజకవర్గంలో తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని ఓటర్లను కోరారు. మర్రికుంటపల్లెకు విచ్చేసిన కిశోర్‌కుమార్‌రెడ్డికి స్థానిక సర్పంచ్ ఎ.రెడ్డిరామ్, ఎంపీటీసీ చిరంజీవమ్మ, టీడీపీ సీనియర్ నాయకులు ఎం.ఆనంద్‌రెడ్డి, చిన్నరెడ్డయ్య, మానేరు కమిటీ మాజీ ఛైర్మన్ వెంకటరమణ, మర్రికుంటపల్లె గ్రామ టీడీపీ అధ్యక్షులు వెంకటపతి, ఎస్.భద్రయ్య, శంకరయ్య, యువనాయకులు వాసనూరి రాచయ్య, మహేష్, చెన్నబసవయ్య, పలువురు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటు జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు వాసనూరి చంద్రశేఖర్, కలికిరి మండలం టీడీపీ అధ్యక్షులు నిజాముద్దీన్, నాయకులు కే.సహదేవరెడ్డి, కృష్ణారెడ్డి, ఎర్రంరెడ్డి, రాజంపేట పార్లమెంటు టీడీపీ ఎస్సీ సెల్ నాయకులు మోహన్, పీలేరు నియోజకవర్గం టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు అగస్తీశ్వర్, యువ నాయకులు తులసీధర్, భాస్కర్, ఉదయ్‌కుమార్, మహిళా నాయకురాలు రోజా, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కుటుంబం అదృశ్యంపై కేసు నమోదు



**దువ్వూరు, డిసెంబరు 10, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని మూడిండ్లపల్లె గ్రామంలో భార్య, భర్త, ఇద్దరు సంతానం కనిపించకపోవడంతో బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీనివాసరావు తెలిపారు. మూడిండ్లపల్లెకు చెందిన ప్రతాప్‌రెడ్డి అతని భార్య సునీత, కుమార్తె రుషిక, కుమారుడు రేవంత్‌రెడ్డిలు 9వ తేదీ నుంచి కనిపించకపోవడంతో ముందుగా వారి బంధువుల ద్వారా ఆచూకీ కనుగొన్నారు. ఎటువంటి సమాచారం లభించకపోవడంతో ఆదివారం స్థానిక పోలీసు స్టేషన్‌లో ప్రతాప్‌రెడ్డి తండ్రి ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. వీరి ఆచూకీ తెలిస్తే 9121100622 సెల్ నంబరును సమాచారం ఇవ్వాలని ఎస్సై కోరారు.

# తెగుళ్లతో డీలా పడ్డ మినుము రైతులు

**దువ్వూరు, డిసెంబరు 10, ప్రభాతవార్త:**



గత వారం కురిసిన తుపాను వల్ల మినుము పంటకు తెగుళ్లు రావడంతో పూర్తిగా నష్టపోతున్నామని మినుము రైతులు వాపోతున్నారు. తుపాను రాకమునుపు వరుసగా ఏపుగా పెరిగిన పంట తుపాను సమయంలో కొద్దిపాటి వర్షానికి పంట దెబ్బతింది. 2, 3 రోజుల పాటు వాతావరణం తెగుళ్లతో ఉండడంతో పురుగు వృద్ధి చెంది దెబ్బతింది. 3 రోజులకే పచ్చగా ఉన్న పంట నల్లగా మారి మసైపోయి నేలకరుసుకుంటోందని దీంతో దిగుబడి రావడం లేదని రైతులు వాపోతున్నారు. ఎకరాకు సుమారు రూ.25వేల నుంచి రూ.30వేల వరకు ఖర్చు చేశామని ప్రస్తుతం ఉన్న సమయంలో రెండు క్వింటాళ్ల కంటే ఎక్కువ దిగుబడి రాదని కేవలం రూ.15వేలు కూడా రాదని ఎకరాకు రూ.20వేలు నష్టపోతున్నామని రైతులు వాపోతున్నారు. ఈ ఏడాది కేసీకి నీరు రాకపోవడంతో కేసీ ఆయకట్టు పరిధిలో సుమారు 5వేల ఎకరాల్లో మినుము పంట సాగు చేశారు. కేసీ ఆయకట్టు పరిధిలోసాగు చేసిన పంటకు అధిక తెగుళ్లు వస్తున్నాయని కొంత మంది రైతులు దిగుబడి తీయకుండానే దున్నేస్తున్నారు. ఏది ఏమైనా వర్షాలు రాకపోవడంతో ఆరుతడి పంటగా సాగు చేసిన మినుముకు తెగుళ్లురావడంతో ఢీలా పడిపోయారని చెప్పవచ్చు. వీరికి ప్రభుత్వం పంటల బీమా కానీ, ఇన్‌పుట్ సబ్సిడీ ద్వారా కానీ ఆదుకోవాల్సి ఉంది.

# రాహుకేతువులుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

**కాంగ్రెస్ కమిటీ మీడియా ఛైర్మన్ తులసిరెడ్డి**



**పీలేరు, డిసెంబరు 10 ప్రభాతవార్త:**

పీలేరు నరేంద్రమోడీ, జగన్‌రెడ్డి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాహు, కేతువులుగా దాపరించాయని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మీడియా ఛైర్మణ్ తులసిరెడ్డి మండిపడ్డారు. తొమ్మిదన్నర సంవత్సరకాలంలో కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం 115లక్షల కోట్లు అప్పు చేసిందని దేశాన్ని అప్పుల భారత్‌గా తయారు చేశారని నిప్పులు చెరిగారు. నౌకాశ్రయాలు, విమానాశ్రయాలు, ప్రభుత్వ రంగ సంస్థలు ఇండియా ఈజ్‌ఫర్‌సేల్ అంటూ అమ్మకానికి పెట్టిందని ఆరోపించారు. కేంద్రం పరిధిలో ఉన్న 14లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని అవి ఎవ్వరికి ఇవ్వలేదన్నారు. మోడీ గారి ప్రభుత్వంలో అచ్చే దిన్ బదులు చచ్చే దినాలొచ్చాయని సబ్ కా వికాస్ బదులు సబ్‌కా వినాష్ జరుగుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా లాంటి సంజీవనికి పంగనామాలు పెట్టి రాయలసీమ ఉత్తరాంధ్రకు ప్రత్యేక ప్యాకేజీకి తిలోదకాలు ఇచ్చిందని కడప జిల్లా స్టీలు ప్లాంటుకు స్వస్తి పలికి మోడీ ద్రోహం చేశారని దుగరాజపట్నం ఓడరేవు ఊసేలేదని పోలవరం ప్రశ్నార్థకంగా మారిందన్నారు. జగన్‌రెడ్డి ప్రభుత్వం పెట్రోలు, డీజిల్, నిత్యావసరాలు, సామాన్య మానవులకు అందుబాటులో లేకుండా అతనికంటే ఘనుడు ఆయన దేశాన్ని అప్పులుపాలు చేస్తే ఈయన లక్షల కోట్లు రూపాయలు అప్పుచేసి రాష్ట్రాన్ని అప్పులాంధ్రప్రదేశ్‌గా మార్చారన్నారు. రాష్ట్రాన్ని నేరాంధ్రప్రదేశ్‌గా మార్చారని రౌడీలు రాజ్యమేలుతున్నారన్నారు. ల్యాండ్ మాఫియా, శాండ్ మాఫియా, వైన్ మాఫియా, అంటూ మాఫియా రాజ్యంగా మారిందన్నారు. విద్యుత్ చార్జీలు, ఆర్టీసీ చార్జీలు, ఇంటి పన్నులతో బాదుడే బాదుడు అంటూ ప్రజల నడ్డి విరుస్తున్నారన్నారు. ఆరోగ్యశ్రీ, అనారోగ్యశ్రీగా విద్యార్థుల పట్ల కంసమామగా తయారైయ్యారని మాట తప్పడం మడమ తిప్పడం దిన చర్య అయ్యిందని నవరత్నాలు నకిలీ రత్నాలుగా మారాయన్నారు. ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు అమతతేజ పీలేరుకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మీడియా ఛైర్మణ్ తులసిరెడ్డి గారిని ఆర్అండ్‌బి అతిథిగృహంలో పుష్పగుచ్ఛం సమర్పించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్యజిల్లా అధ్యక్షులు అల్లాబక్ష్, ప్రధాన కార్యదర్శి వర్ధన్ చౌదరి, పీలేరు నియోజకవర్గ బాధ్యులు బాలిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, రాష్ట్ర ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు తేజ, మండల అధ్యక్షులు శ్రీకాంత్, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# కొర్రపాడులో ఉచితవైద్యశిబిరంనకు విశేష స్పందన



**రాజుపాళెం, డిశంబరు 10, ప్రభాతవార్త.**

మండల పరిదిలోని కొర్రపాడు గ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం ఫ్రెండ్స్ బ్లడ్‌డోనర్స్ పౌండేషన్ ఆధ్వర్యంలో కర్నూలు అమీలియో ఆసుపత్రి సౌజన్యంతోనిర్వహించిన ఉచిత వైద్యశిబిరంనకు విశేష స్పందన లభించినది.ఈవైద్యశిబిరంలో 170 మంది రోగులకు వైద్యసేవలు అందించి మందులను పంపిణీ చేయటం జరిగినది.వైద్యులు డి.ప్రశాంతి అసిస్టంట్ జనరల్ మెడిసిన్.ఆస్మా అసిస్టంట్ గైనాకాలజిస్టు లు వైద్యసేవలను అందిచారు. పౌండేషన్ పౌండర్ ఉమర్ మాట్లాడుతూ రోగులకు కావలసిన వైద్యసేవలతో పాటు అవసరమున 2డిఏకో,ఇసిజి తదితర పరీక్షలను నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామసుబ్బయ్య, మహమ్మద్‌అలీ, సుబ్బరాయుడు, మహబూషరీప్, జిలాని ,ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల ప్రహరీగోడ ఏర్పాటు చేయాలి : సీపీఐ



**లక్కిరెడ్డిపల్లె, డిసెంబరు 10, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల ప్రహరీగోడ ఏర్పాటు చేయాలని సీపీఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆదివారం పేరెంట్స్ కమిటీ సభ్యులతో కలిసి కూలిన గోడను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో దాదాపు వెయ్యి మంది విద్యార్థినిలు చదువుకుంటున్నారు. హాస్టల్ భవనానికి రక్షణగా ఉన్న ప్రహరీగోడ కూలిపోయి రెండు సంవత్సరాలు అవుతున్నా పట్టించుకునే వారు లేరని ఆవేదన వ్యక్తం చేశారు.చుట్టూ దట్టమైన ముళ్ల పొదలు, కంప చెట్లు ఉండడంతో రాత్రి సమయంలో విద్యార్థినీలు అత్యవసర సమయాలలో వారు బాత్‌రూంలు వైపు వెళ్లాలంటే కూడా ఏం జరుగుతుందో అని భయాందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టరు ఉన్నతాధికారులు స్పందించి విద్యార్థినిలకు రక్షణగా ఉండేందుకు గోడ, మంచినీటి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ సభ్యులు సురేష్, రామ్మోహన్, కిశోర్, బాలకృష్ణ, రెడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రెడిసేవా సంఘం వనభోజనాలు



**బద్వేలు అర్బన్ , డిసెంబర్10 ప్రభాతవార్త :**

పట్టణంలోని రెడ్డి సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన వన భోజనాల కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ గోవిందరెడ్డి ,మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, పంచాయతీరాజ్ రూరల్ డెవలప్‌మెంటు ప్రభుత్వ సలహాదారులు నాగార్జునరెడ్డి, జిల్లా సమగ్రశిక్ష ప్రాజెక్టు అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్‌రెడ్డి , అంబేద్కర్ యూనివర్సిటి ఓసీ సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు కె. వెంకట సుబ్బారెడ్డి లు మాట్లాడుతూ రెడ్డి సేవా సంఘం రానున్న కాలంలో మిగతా సంఘాలకు ఆదర్శ ప్రాయంగా నిలుస్తూ మరిన్ని సేవా కార్యక్రమాలకు నాందిపలుకుతోందని, ప్రతి ఒక్కరు సేవాభావంతో పనిచేయాలని, అదేవిధంగా రెడ్డి కమ్యూనిటి మధ్య ఆహ్లాదకరమైన, ఆరోగ్యకరమైన పోటీతత్వం ఉండాలే తప్ప వ్యక్తిగత పోటీతత్వం ఉండరాదన్నారు.ఈ ఐక్యత ఇలాగే కానసాగాలని ఆకాంక్షించారు. అలాగే ఎంతోమంది రెడ్డి కులస్తులు పాలకులుగా మంచి పేరు ప్రతిష్టలు పొందారన్నారు. రెడ్డి అనేది ఒక కులం కాదని పదిమందికి సహాయం చేసే గుణమన్నారు.ఈ కార్యకక్రమంలో డాక్టర్ శ్రీదేవి, రెడ్డి సేవాసంఘం అధ్యక్షులు గంగసాని సాంబ శివారెడ్డి, , తదితరులు పాల్గొన్నారు.

# రెండు బస్సులు ఢీ : తప్పిన పెను ప్రమాదం

**రాయచోటి,డిసెంబర్ 10,ప్రభాత వార్త:**

రాయచోటి నుండి తిరుపతికి వెళ్లే ఆర్‌టీసీ బస్సు, ప్రైవేటు బస్సులో దువ్వూరు నుండి శబరిమల యాత్రకు బయలుదేరిన అయ్యప్ప స్వాముల బస్సు డీ కొన్నాయి. ముందుగా వెళుతున్న ప్రభుత్వ వాహనానికి అడ్డుగా ద్విచక్రదారుడు రావడంతో వాహనాన్ని కాపాడే ప్రయత్నంలో జరిగిన రోడ్డు ప్రమాదం ఎటువంటి ప్రాణ నష్టం కలగక పోవడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.

# వంద లీటర్లసారా, 7ద్విచక్ర వాహనాలు సీజ్

**సిఐ మధూ**



**పెద్దమండ్యం డిసెంబర్ 10 ప్రభాతవార్త**

అన్నమయ్యజిల్లాఎస్పీ,మదనపల్లెఎస్‌డిపివోకేశప్ప ఆదేశాల మేరకు ములకలచెర్వు సర్కిల్ ఇన్స్‌పెక్టర్ మధూ, పెద్దమండ్యం, తంబళ్ళపల్లె, పిటియం, ములకలచెర్వుల ఎస్ఐలు, సిబ్బందితో కలసి ఆదివారం పెద్దమండ్యం మండలంలోని బండకిందతాండాలో కార్డన్‌సర్చ్ నిర్వహించారు. సోరాబట్టీలను ద్వంసంచేసి వెయ్యి లీటర్లసారాఊటను నేలపాలుచేశారు. 15 బస్తాలతుమ్మ చెక్కనుదహనం చేశారు. 40లీటర్లనాటుసారాను.రికార్డులులేని7 వాహనాలను స్వాదీనం చేసుకున్నారు. ముగ్గరిపై క్రిమినల్‌కేసులు బనాయించినట్లు సిఐతెలిపారు.గ్రామాల్లో అసాంఘీక కార్యకలాపాలు,జూదాలు,కోడిపందాలు,సాటుసారాతయారీచేసినవారిపైకఠిన చర్యలుతీసుకుని కేసులుపెట్టిజైలుకు ప ంపిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.

# వికలాంగులు వెలుగు దివ్వేలు

**డాక్టర్ మహేశ్వర్ రాజు**



**రాయచోటి,డిసెంబర్ 10,ప్రభాత వార్త:**

వికలాంగులు సమాజానికి వెలుగు దివ్వేలు అని డాక్టర్ మహేశ్వర్ రాజు అన్నారు. రాయచోటి పట్టణం మార్కెట్ యార్డు నందు ఆదివారం వికలాంగుల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ మహేశ్వర్ రాజు ముఖ్య అథిదిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2011 జనాభా లెక్కల ప్రకారం భారతదేశంలో సుమారు 2.68 కోట్ల మంది ఏదో ఒక వైకల్యంతో బాధపడుతున్నారన్నారు. వీరిలో 1.5 కోట్ల మంది పురుషులు, 1.18 కోట్ల మంది మహిళలు ఉన్నట్లు ఆయన తెలిపారు. రాజ్యాంగం లోని 41వ ఆర్టికల్ లో అంగవైకల్యం ఇతర అవాంచనీయ సమస్యలు ఎదుర్కొంటున్న వారి సంక్షేమం కోసం నిర్ధష్ట ప్రణాళికలను రూపొందించాలని ఆదేశిక సూత్రాలలో ఉన్నది భారత దేశంలో వికలాంగుల సంక్షేమం కోసం మొదటి సారిగా 1995లో చట్టం చేశారు. ఈ చట్టం గుర్తించిన వైకల్యాలు ఏడు మాత్రమే కానీ వికలాంగుల హక్కుల గుర్తింపు దిశగా ఓ మైలు రాయిగా చెప్పొచ్చు కొన్ని సవరణలు చేస్తూ 2016లో కేంద్ర ప్రభుత్వం కొత్త వికలాంగుల చట్టాన్ని అమలులోనికి తెచ్చింది. దీనిలో 21 రకాల వైకల్యాలు చట్టపరమైవి గా గుర్తింపు పొందాయి. కానీ కేంద్రప్రభుత్వం ఈ చట్టాన్ని చిత్త శుద్ధితో అమలు చేయాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయ పడ్డారు. ఈ సమావేశంలో వికలాంగుల సంక్షేయ శాఖ అధ్యక్షుడు రంగారెడ్డి మాట్లాడుతూ మన దేశంలో వికలాంగుల కోసం చేసిన చట్టాలు కాగితాలకే పరిమితం అయ్యాయి అన్నారు. మన ప్రధాన మంత్రి నరేంద్రమోడీ వికలాంగులకు బదులు దివ్యాంగులుగా పేరు మార్పు చేసి గొప్పలు చెప్పుకోవడం తప్ప వారి సంక్షేమం కోసం ఏవిధంగా కృషి చేయలేదని తెలిపారు. వికలాంగులకు రావాల్సిన నిధులు కూడా సకాలంలో ఇవ్వడం లేదని తెలిపారు. రైల్వేలో అమలవుతున్న రాయితీలను తొలగించేందుకు కేంద్రం ప్రయత్నిస్తుందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో వికలాంగుల బ్యాక్‌లాగ్ పోస్టులు ఖాళీగా ఉన్నప్పటికీ వాటిని భర్తీ చేయడం లేదన్నారు. ఈ కార్యక్రమమంలో వికలాంగుల సంక్షేమ శాఖ జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి, సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి పరుశురాం, మణికంఠ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాలలో ప్రధాని ఫోటో పెట్టరా

**అధికారుల తీరుపై భగ్గుమన్న బీజేపీ నాయకులు జయరాములు**

**బద్వేలు, డిసెంబర్ 10 ప్రభాతవార్త :**



ప్రభుత్వ కార్యాలయాలలో దేశ ప్రధాని నరేంద్రమోడీ ఫోటో ఎక్కడా కనపడలేదని, అధికారులను మాజీ ఎమ్మెల్యే , బీజేపీ సీనియర్ నాయకులు జయరాములు ప్రశ్నించారు. గోపవరం మండలంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా గత కొద్ది రోజులుగా ప్రభుత్వ కార్యాలయాలు సందర్శించి ప్రజలతో , అధికారులతో మమేకమవుతున్నారు. అయితే ఈ మధ్య ఒక ప్రభుత్వ కార్యాలయంలో ప్రధాని ఫోటో లేకపోవడంపై భగ్గుమన్నారు. ముఖ్యమంత్రి ఫోటో ఉన్నప్పుడు, ప్రధాని ఫోటో కూడా ఉండాలి కదా అని ప్రశ్నించారు. గతంలో ప్రధానమంత్రి ఫోటోలు పెట్టిన తర్వాత ముఖ్యమంత్రి ఫోటోలు పెట్టే వారని, ఇప్పుడు కొత్తగా కేవలం ముఖ్యమంత్రి ఫోటోలు పెట్టుకుంటున్నారన్నారు. రాష్ట్రంలో ప్రతి అబివద్ది, సంక్షమ్ర పథకాలు కేంద్రంనుంచి లబ్ది పొందేవని, పథకాలు కేంద్రం నుంచి వస్తుంటే రాష్ట్ర ముఖ్యమంత్రులు మాత్రం వారి ఫోటోలు వేసుకుని ప్రజలకు ఉచితంగా ఇస్తున్నట్లు చెప్పుకోవడం సరైనది కాదన్నారు. అలాంటపుడు ప్రధాని ఫోటోలు కూడా వేసి తర్వాత ప్రజలకు పథకాలు అందించాలని వారు అన్నారు. ఈ ఆనవాయితీని అధికారులు మరిచారని ఇప్పటికైనా సరైన పద్ధతిలో అదికారులు నడుచుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా బలిజసేవాసంఘం కార్తీక వనభోజనం



**బద్వేలు ,డిసెంబర్10 ప్రభాతవార్త :**

బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని హరిత హోటల్ వద్ద ఆదివారం బలిజ సేవా సంఘం ఆధ్వర్యలో నిర్వహించిన వన భోజనాల కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన పలువురు మాట్లాడుతూ బలిజవంశీయుల ఆధ్వర్యంలో నిర్వహించే వన బోజన కార్య క్రమం పలు కులాల వారికి ఆదర్శంగా నిలిచిందంటే అతిశయోక్తి కాదేమోనని, బలిజ సేవా సంఘం ద్వారా కేవలం వన భోజనాలకే పరిమితం కాకుండా ఇంతింతై వటుడింతై అన్న చందంగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించి మనందరిలో ఉత్సాహం నింపుతోందన్నారు. ఈ కార్యక్రమాలను చూసిన ప్రతి బలజ వంశీయులు పలువురు స్వచ్ఛందంగా విరాళాలు అందజేస్తున్నారన్నారు. కేవలం నియోజకవర్గం నుంచే కాకుండా బ్రతుకుదెరువుకోసం కువైట్‌కు వెళ్లిన బలిజ కులస్తులు మేము సైతం అంటూ భారీగా విరాళాలు అందించి తమ ఉధారతను చాటుకోవడం విశేషమన్నారు. ఈ కార్యక్రమంలో అనుడా చైర్మన్ సింగసాని గురుమోహన్, కొంకుల రాంబాబు, రాగిమాను ప్రతాప్‌కుమార్, ఉప ్పలపాటి వెంకటసుబ్బయ్య, కొమ్ము సుబ్బన్న, పండుగాయల రమణయ్య, హనుమంతు బాల నరసింహులు, నానబాల వెంకటేశ్వర్లు, ఆవుల వెంకట్, ఆవుల శ్రీనివాసరావు, దివ్య హాస్పిటల్ డాక్టర్ క్రాంతికుమార్, డాక్టర్ దివ్య, డాక్టర్ గుర్రాల హరిక్రిష్ణ, రామసుబ్బయ్య, పీవీఎస్ మూర్తి, నారాయణస్వామి, సింగసాని విజయ్‌కుమార్, హైకోర్టు న్యాయవాది పసుపులేటి భవ్యశ్రీ లు పాల్గొని బలిజల ఐక్యత గురించి వివరించారు. అనంతరం బలిజసంఘం అధ్యక్షులు దద్దం వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు కొంకుల వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి కొర్రపాటి సురేంద్ర, శింగంశెట్టి వెంకటసుబ్బయ్య, పెరుగు వెంకటయ్య, ఆవుల సుబ్బారావు, పెద్ది సుధాకర్, లద్దికం సురేష్, పండుగాయల శ్రీనివాసులు, గుర్రాల హరిక్రిష్ణ, సింగసాని కిరణ్, బాలిశెట్టి శ్రీనివాసులు కలిసి పలువురిని ఘనంగా సత్కరించారు. ఈ వనభోజన కార్యక్రమం నిర్వహించేందుకు ప్రతి ఒక్కరికీ కృషిచేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. పెద్దఎత్తున మహిళలు పాల్గొన్న కార్యక్రమంలో సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

# వైసీపీ హయాంలో అంతా అవినీతే

**పాదయాత్రలో ధ్వజమెత్తిన రితేష్**

**బద్వేలు, డిసెంబర్10 ప్రభాతవార్త :**



టీడీపీ యువనేత రితేష్‌కుమార్‌రెడ్డి చేపట్టిన పాదయాత్ర ఆదివారం 3 వ రోజుకు చేరుకుంది. ఇందులో భాగంగా కాశినాయన మండలం ఉప్పలూరు, నరసాపురం, మిద్దెల, గంగనపల్లి, గొంటువారిపల్లె, బాలాయపల్లె, వరికుంట్ల, నాయనిపల్లె, ఆకుల నారాయణపల్లె మీదుగా సాగింది.ఈ సందర్భంగా రితేష్ మాట్లాడుతూ వైసీపీ హయాంలో అంతా అవినీతేనని మండిపడ్డారు. ఎక్కడ చూసినా వైసీపీ నాయకులు భూ కబ్జాలకు పాల్పడుతూ ప్రభుత్వ భూములను కబ్జా చేశారన్నారు. ఆనాడు వీరారెడ్డి కృషితో కాశినాయన మండలం ఏర్పాటు అయ్యిందన్నారు. అలాగే జ్యోతి పుణ్యక్షేత్రానికి రోడ్డు, కరెంటు అన్ని వసతులు రెండు రోజులలో వీరారెడ్డి ఏర్పాటు చేశారన్నారు. కానీ వైసీపీ నాయకులు కాశినాయన మండలంలో తెలుగుగంగ కాలువకు ఎగువ ప్రాంతంలో ఉన్న బాలాయపల్లె, గొంటువారిపల్లె, గంగనపల్లి, వరికుంట్ల, కోనరాజుపల్లి చెరువులకు వైసీపీ నాయకులు ఉప ఎన్నికలలో హామీ ఇచ్చి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీరు ఇస్తామని మరిచారన్నారు. టీడీపీ అధికారంలకి వచ్చిన వెంటనే లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీరు ఇచ్చే కార్యక్రమానికి ప్రథమ ప్రాధాన్యత ఇస్తామన్నారు. ఉప్పలూరు వద్ద సగిలేరు మీద చెక్‌డ్యాం బిడ్జి ఇంతవరకు ఏర్పాటు చేయలేదని, వైసీపీ నాయకులు కేవలం మాటకే పరిమితమయ్యారు తప్ప హామీలు నెరవేర్చడంలో విఫలమయ్యారని వాపోయారు. ప్రభుత్వం భగ్గుమన్న వెంటనే ఈ కార్యక్రమాలను చేపట్టడమే కాకుండా పాదయాత్రలో తమ దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ నాయకులు భూపేష్‌రెడ్డి, రోశన్న, రంతుగోపాల్, రాజారెడ్డి, గురివిరెడ్డి, హోండా రవికుమార్, వెంగళరెడ్డి, శ్రీనివాసులరెడ్డి, గొంటువారిపల్లె వెంకటరెడ్డి, వరికుంట్ల నరసింహారెడ్డి, నరసాపురం ఖాజా హుస్సేన్, కరుణాకర్, , భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా ఆర్యవైశ్య ద్వితీయ కార్తీక వనభోజన మహోత్సవం

**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**

**బద్వేలు అర్బన్ , డిసెంబర్ 10 ప్రభాతవార్త :**



శ్రీ ఆర్యవైశ్య ద్వితీయ కార్తీక వనభోజన మహోత్సవ కార్యక్రమాన్ని ఆదివారం నెల్లూరు రోడ్డులోని సత్యాహైవేటౌన్‌షిప్‌లో కన్నుల పండగగా వేలాదిమంది ఆర్యవైశ్యులతో సత్యాటౌన్ షిప్ నిండిపోయింది. గ్రూప్ ఆర్గనైజింగ్ కమిటి సభ్యులు కేవి.సుబ్బారావు, తుమ్మలపెంట సురేష్‌బాబు, పత్తి నాగేంద్రప్రసాద్, చెవుల వెంకటేశ్వర్లు, తులసి వెంకట శివనారాయణ పబ్బతి చంద్రశేఖర్, వల్లంకొండు వెంకటరమణ, మదుళ్లపల్లె సునీల్‌కుమార్, పబ్బతి సత్యనారాయణతో పాటు పలువురు సేవాసంఘం కమిటి సభ్యుల సహకారంతో ఉదయం 9 గంటలకు మొదటగా మహా శివునికి వివిధ రకాల ప్రత్యేక ద్రవ్యాలతో అభిషేకం కార్యక్రమానికి శాస్త్రోక్తంగా వేద పండితుల మంత్రోచ్ఛారణ మధ్య నిర్వహించారు. అనంతరం మెంటా తిరుపాలయ్య సతీమణి సీతారాణి కుటుంబ సభ్యుల సహకారంతో అలా ్పహారం విందును ఏర్పాటు చేశారు. అలాగే తదుపరి జ్యోతి ప్రజ్వలనతో పలు కార్యక్రమాలను ప్రారంభించారు. కార్తీక వనభోజన మహోత్సవం కార్యక్రమం గురించి వేద పండితులు కనుమళ్ల సత్యనారాయణ పలువురికి వివరించారు. అలాగే శివసాయి ఈవెంట్స్ వారి ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం మధ్యాహ్నం సముద్రాల విజయ్‌కుమార్, సతీమణి అమృతవల్లి, చాటకొండు సత్యనారాయనప్రసాద్, సతీమణి సుభాషిణి కుటుంబ సభ్యుల సహకారంతో వనభోజన విందును ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం పలువురు మహిళలు, చిన్నారులకు వివిధ రకాల ప్రత్యేక ఆటల పోటీల కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. సాయంత్రం జొన్నలగడ్డ శ్రీ ధర్ సహకారంతో అల్పాహార విందును ఏర్పాటు చేయడం జరిగింది. వన భోజన మహోత్సవాలకు బద్వేలు పట్టణం నుంచి పలువురు తిలకించేందుకు అన్ని రూట్లలో ప్రత్యేక బస్సు సౌకర్యం ఏర్పాటు చేయడం పట్ల సత్యాటౌన్ షిప్ వేదికగా ఆర్యవైశ్యులంతా కదం తొక్కారు. అనంతరం ఆర్గనైజింగ్ కమిటి సభ్యులు మాట్లాడుతూ పలువురు దాతల సహాయ సహకారాలతో కార్తీక వనభోజనాలను అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం పలువురు దాతలను శాలువాతో సత్కరించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.